



ప్రచార జాతానుద్దేశించి మాట్లాడుతున్న స్వరూపరాణి

ప్రముఖమే...!

- ఈ ఏడాది జిల్లాలో ప్రముఖుల పర్యటన
- రాజకీయాల్లో నూతనోత్సాహం

గతంలో ఎన్నడూ లేనట్లుగా ఈ ఏడాది ప్రముఖులు అధిక సంఖ్యలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించారు. రాజకీయ అధినేతల రాకతో ఆయా పార్టీల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. మరో వైపు సినీరంగ కార్యక్రమాల కోసం సినీతారలు కూడా జిల్లాలో సందడి చేశారు. 2022 ఏడాది ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలో ప్రముఖుల పర్యటన గురించి ప్రజాశక్తి ప్రత్యేక కథనం...


ఆదోని మండలం సంతేకుడ్లూరు ప్రతిఘటన లో పాల్గొన్న వి.శ్రీనివాసరావు (ఫైల్)


కర్నూలులో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు (ఫైల్)


ఎమ్మిగనూరులో పత్తి రైతులతో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ (ఫైల్)

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

శ్రీశైలానికి రాష్ట్రపతి : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 26న శ్రీశైలంలో పర్యటించారు. ప్రసాద్ స్కీం కింద రూ.43.08 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనం చేసుకున్నారు. శ్రీశైల మహా క్షేత్రంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి చెంచు మహిళలతో ముఖాముఖి నిర్వహించారు.

'జోడో' యాత్ర : ఎఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ కర్నూలు జిల్లాలో అక్టోబర్ 18 నుంచి 21 వరకు నాలుగు రోజుల పాటు పర్యటించారు. భారత్ జోడో యాత్రలో భాగంగా కర్ణాటక నుంచి ఆలూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన యాత్ర ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం మీదుగా తిరిగి కర్ణాటకలోకి ప్రవేశించింది. ఈ యాత్రలో దిగ్విజయ్ సింగ్, జైరాం రమేష్, కె.రాజు, జెడి శీలం వంటి ఎఐసిసి కీలక నేతలు కూడా పాల్గొన్నారు.

ఏడు సార్లు సిఎం : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఏడు సార్లు పర్యటించారు. ఏప్రిల్ 8న నంద్యాల ఎస్‌పిజి మైదానంలో విద్యా దీవెనతో తన పర్యటనలను మొదలుపెట్టారు. మే 17న ఓర్వకల్లు మండలం గుమ్మటం తండాలో గ్రీన్‌కో సంస్థ నిర్మిస్తున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జూన్ 5న ఆదోని నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో విద్యా కానుక కిట్లు పంపిణీ సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. సెప్టెంబరు 28న బనగానపల్లెలో రాంకో సిమెంట్ పరిశ్రమను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అక్టోబర్ 17న ఆళ్లగడ్డలో రైతు భరోసా పిఎం కిసాన్ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడు మృతి చెందగా ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చారు.

చంద్రబాబు పర్యటనలు ఇలా : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ ఏడాది ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రెండు పర్యాయాలు పర్యటించారు. మే 18న కడప జిల్లా పర్యటన ముగించుకొని అర్ధరాత్రి ఉమ్మడి జిల్లా పర్యటనకు చాగలమర్రిలో అడుగు పెట్టారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా కర్నూలులో ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశం, డోన్, జలదుర్గంలో 'బాదుడే... బాదుడు' కార్యక్రమంలో పాల్గొన్నారు. నవంబరు 16, 17, 18న పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాల్లో 'బాదుడే... బాదుడు' సభలు, రోడ్ షోల్లో చంద్రబాబు పాల్గొన్నారు.

ఉద్యమాల్లో 'విఎస్ఆర్' : ఉమ్మడి జిల్లాలో సాగిన ఉద్యమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. నాలుగు సార్లు జిల్లాలోని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దళితులపై వివక్ష సందర్భంగా జనవరి 3న కోడుమూరు మండలం అనుగొండ, అక్టోబర్ 17న ఆదోని మండలం సంతే కుడ్లూరులో నిర్వహించిన ప్రతిఘటన కార్యక్రమాల్లో డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శిగా పాల్గొన్నారు. పాణ్యం మండలం పిన్నాపురంలో గ్రీన్‌కో బాధిత రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని చలో పిన్నాపురం కార్యక్రమంలో పాల్గొనేందుకు జులై 27న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి హోదాలో ఆయన రాగా పాణ్యంలో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ సందర్భంగా నవంబర్ 28న కర్నూలులో చేపట్టిన భారీ ప్రదర్శన, బహిరంగ సభలో డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి హోదాలో హాజరయ్యారు.




నంద్యాలలో జగనన్న వసతి దీవెన చెక్కును అందజేస్తున్న సిఎం జగన్(ఫైల్)

'తారల' సందడి : ఈ ఏడాది వరుస సినీ కార్యక్రమాలతో కర్నూలు నగరంలో సినీ తారలు సందడి చేశారు. మార్చి 12న 'అఖండ' కృతజ్ఞత సభ నిర్వహించారు. హీరో బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి పాల్గొన్నారు. మే 16న 'సర్కార్ వారి పాట' విజయోత్సవ వేడుకలో హీరో మహేష్ బాబు సందడి చేశారు. జూన్ 5న నిర్వహించిన 'విరాట పర్వం' ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో హీరో రానా, హీరోయిన్ సాయిపల్లవి పాల్గొన్నారు. అక్టోబర్ 5న 'ఘోస్ట్' ప్రీ రిలీజ్ వేడుకలో హీరోలు అక్కినేని నాగార్జున, నాగచైతన్య, అఖిల్ పాల్గొని సందడి చేశారు. 'కార్తికేయ-2' విజయోత్సవ వేడుకలో హీరో నిఖిల్ పాల్గొన్నారు. మహానంది, యాగంటి, కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద బాలకృష్ణ 'వీరసింహారెడ్డి' సినిమా చిత్రీకరణ చేశారు.

కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

- కర్నూలుకు చేరిక కార్మిక చైతన్య ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కార్మికుల హక్కులను కాపాడుకొనేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కార్మికులను కోరారు. జనవరి 2 నుండి4 వ తేది వరకు భీమవరంలో జరుగే సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ హిందూపురంలో ప్రారంభమైన కార్మిక చైతన్య ప్రచారజాతా కర్నూలు నగరానికి చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ ఘన స్వాగతం పలికింది. నంద్యాల చెక్‌పోస్టునుంచి మోటార్ బైక్ ర్యాలీ ద్వారా సుందరయ్య సర్కిల్‌కుచేరుకుంది. సుందరయ్య సర్కిల్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ అధ్యక్షతన సభ నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వరూపరాణి, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింగరావు, రాష్ట్రనాయకులు జి.ఓబులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్ట దాయకమైన విధానాలు అవలంభిస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాలనును రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తీసుకొని రావడం ద్వారా కార్మికులను భానిసలుగా మార్చివేసింది అన్నారు. అధాని, అంబాని లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూల మైన విధానాలను అవలంబిస్తూ శతకోటీశ్వర్లు కావడానికి ఉపయోగ పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత 15 సంవత్సరాలుగా కనీస వేతనాలు పెంచకుండా కార్మి కులకు తీవ్ర ద్రోహం చేసిందని విమర్శించారు. అసంఘటిత రంగాలైన హమాలీ, ఆటో,బిల్డింగ్ రంగాల కార్మికుల గురించి ఏ మాత్రం పట్టించు కోవడం లేదని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో నిర్వహించాల్సిన ఆందోళనలను గురించి భీమవరం మహాసభలో చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని పోరాటాలకు పిలుపు ఇవ్వడం జరుగు తుందని అన్నారు. అందుకు కార్మికులు సిద్ధం కావాలని వారు కోరారు. మార్చి నెలలో చలో విజయవాడ ఏప్రిల్ నెలలో చలోఢిల్లీ కార్యక్రమాలు ఉంటాయని వాటికి కార్మికులు ఇప్పటి నుండే సన్నద్ధం కావాలని కోరారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్‌దేశాయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజినేయులు, జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ నిర్మల, న్యూ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, సాయిబాబా, ఓల్డ్‌సిటీ అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా, విజయ్, నాయకులు రాముడు, రాజశేఖర్, ప్రభాకర్,గోపాల్, రఫీ సుధాకరప్ప , వేద ప్రజా సంఘాల నాయకులు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రణాళికతో పూర్తి చేయండి

- కలెక్టర్ పి.కోటేశ్వర రావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇళ్ల నిర్మాణాలను సరైన ప్రణాళిక రూపొందించి వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ఆదేశించారు. శుక్రవారం కల్లూరు మండలం చెట్లమల్లాపురం గ్రామంలోని నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకంలో జగనన్న కాలనీల్లో చేపడుతున్న ఇళ్ళ నిర్మాణాల్లో భాగంగా మొత్తం 47 ఇంటి స్థలాలు పంపిణీ చేశామని, వాటిలో 29 బిలో బేస్మెంట్ లెవెల్ ఉండడంతో పాటు 4 రూఫ్ లెవెల్ లో ఉన్నాయన్నారు. బిలో బేస్మెంట్ స్థాయిలో ఉన్నవి కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డిఇని ఆదేశించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల కోసం బహిరంగ మార్కెట్ ధరకంటే సిమెంట్, స్టీల్, ఇటుకలు సబ్సిడీ ధరతో ఇస్తుందన్నారు. ప్రభుత్వం అందించే నగదుతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు కూడా జమ చేయడం జరిగిందని, వివిధ దశల్లో ఉన్న ఇళ్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణం పూర్తయిన వాటికి విద్యుత్, నీటి సౌకర్యాలు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. గ్రామంలోని చెత్త తయారీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వారు ఇంకా తమకి వేతనాలు జమ కాలేదని జిల్లా కలెక్టర్‌కు విన్నవించగా వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని డిపిఒను, ఎంపిడిఒను ఆదేశించారు. సర్పంచి ఎస్.భూపాల్ రెడ్డి, హౌసింగ్ డిఇ నాగరాజు, కల్లూరు తహశీల్దార్ రమేష్‌బాబు, ఎంపిడిఒ రమణమూర్తి పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు...

-31న రాత్రి జిల్లా అంతటా పోలీసు పెట్రోలింగ్
-ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ఈనెల 31న రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరి ప్రవర్తిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని కర్నూలు జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో ఎలాంటి ఘటనలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిబంధనల మేరకు 31న రాత్రి మద్యం షాపులు, బార్లు, హోటళ్లు, దుకాణాలు, వ్యాపార సంస్థలు నిర్ణీత సమయాల్లోనే కచ్చితంగా మూసేయాలన్నారు. రహదారులపైకేక్ కటింగ్‌లు చేయడం నిషేధమన్నారు. మద్యంకు అనుమతి లేని ప్రదేశాల్లో మత్తు పానీయాలు సేవించినా, అందుకు ఏర్పాట్లు సమకూర్చినా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపటమే కాకుండా వాటికి సంబంధించిన సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దాలతో ఇతరులను ఇబ్బంది పెడితే అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. వీటితోపాటు బైక్ రేస్‌లు, త్రిబుల్ రైడింగ్, మైనర్లు రైడింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారించి ఆ వాహనాలను సీజ్ చేసి, కఠిన మైన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం మత్తులో ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చినా అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతకు భంగం కలిగేలా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు బృందాలు, బ్లూ కోల్ట్, రక్షక్, స్పెషల్ పార్టీ పోలీసులు రాత్రి గస్తీపై గట్టి నిఘా ఉంచుతారన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా హద్దుమీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అందరూ పోలీసు శాఖతో సహకరించాలని జిల్లా ఎస్‌పి విజ్ఞప్తి చేశారు.


మాట్లాడుతున్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బివై.రామయ్య

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కర్నూలు, నంద్యాల జిల్లా అధ్యక్షులు బివై. రామయ్య, కాటసాని
ఎన్నికలే లక్ష్యంగా చురుగ్గా పని చేయాలి
కల్లూరు అర్బన్ సచివాలయం, వాలంటీర్లతో సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలని వైసిపి జిల్లా అధ్యక్షులు , కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, నంద్యాల జిల్లా అధ్యక్షులు , పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రావూరి గార్డెన్ ఫంక్షన్‌లో కల్లూరు అర్బన్‌లో వాలంటీర్లు, నూతన సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. బివై.రామయ్య మాట్లాడుతూ టిడిపి, జనసేన, పచ్చ మీడియాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టాలని కోరారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగితే అన్ని స్థానాలను గెలవడం కష్టమేమీ కాదన్నారు. ఉద్దేశపూర్వకంగానే కొన్ని పత్రికలు, ఛానళ్ళు పనిగట్టుకొని అసత్య ప్రచారాలకు తెరలేపాయని అసహనం వ్యక్తం చేశారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్ సచివాలయ - వాలంటీర్ల వ్యవస్థల ద్వారా సాకారం చేశారన్నారు. అర్హతలు కలిగి పథకాలు అందని వారు ఇంకా ఎవరైనా ఉన్నారేమో గుర్తించి, ధరకాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్నందున అందరికీ పథకాలు అందేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో పాణ్యం నియేజకవర్గ పరిశీలకులు గోకుల్ కృష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత్ రెడ్డి, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల జిల్లా పర్యవేక్షకులు కుమార్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుందుకూరు ఘటన మృతులకు టిడిపి అండ

ప్రజాశక్తి-గూడూరు

ప్రకాశం జిల్లా కుందుకూరు గ్రామంలో చంద్రబాబు పర్యటనలో చనిపోయిన టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని టిడిపి కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్, గూడూరు పట్టణ తెలుగు ఉపాధ్యక్షులు వై.నాగరాజు తెలిపారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కుందుకూరు పర్యటనల్లో పాల్గొన్నప్పుడు ఎనిమిది మంది టిడిపి కార్యకర్తలు చనిపోవడం బాధాకరమన్నారు. ఇంటికి వెళ్లి వారి కుటుంబాలను ఓదార్చి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి కార్యకర్తలకు మేమున్నామని భరోసా ఇస్తామని అన్నారన్నారు. రాష్ట్రంలో ఉండే తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త కష్టపడి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొని రావాలని అన్నారు.

108 ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేయాలి : సిఐటియు

కలెక్టరేట్ ఎదుట 108 ఉద్యోగులు ధర్నా

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

108 సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం 108 కాంట్రాక్ట్ ఉద్యోగులు స్థానిక సి.క్యాంపు సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వచ్చి ధర్నా నిర్వహించారు యూనియన్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నాలో గౌస్దేశాయ్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుండి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలను కాపాడుతూ పనిచేస్తున్న 108 సంస్థ ఉద్యోగులకు పని భద్రత ఏమాత్రం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4500 మందిపని చేస్తుంటే చిన్న చిన్న కారణాలతో 72 మందిని విధుల నుండి తొలగించడం ఇది చాలా దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. విధుల నుండి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరబిందో సంస్థ వచ్చినప్పటి నుండి ఉద్యోగులకు పని భద్రత లేదన్నారు. వేధింపులు పెరిగాయని చిన్నచిన్న కారణాలతో విధుల నుండి సస్పెండ్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు 108 ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడమే కాకుండా పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. 108 ఉద్యోగులను ఆప్కాస్ కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రెడ్డి, బుజ్జి, జీవన్,మహేష్, తారక్, పవన్ గోపాల్, వెంకట శేషయ్య , ఈరన్న రాజశేఖర రెడ్డి పాల్గొన్నారు.



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న గౌస్ దేశాయి

నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా పోరాటం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్: పాలకుల మతోన్మాద నూతన విద్యావిదానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప అన్నారు. ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్నూలు పట్టణంలో టౌన్‌మోడల్, ప్రభుత్వ జూనియర్‌కళాశాల ఆవరణంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం ,లక్ష్యాలు కలిగిన ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కర్నూలు జిల్లా అధ్యక్షులు రంగప్ప , పట్టణ అధ్యక్షులు అమర్‌చేశారు. ఈ కార్యక్రమానికి అబ్బు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ 1970లో కేరళ తిరువనంతపురంలో ఆవిర్భవించిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నేడు 53వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలపై పోరాటం చేస్తూ విద్యార్థులకు అండదండగా ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడంలో ముందు ఉంటామన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు కాస్మెటిక్, మెస్ చార్జీలు పెంచాలని, ఒక హెల్త్ మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సాయి,ఉదయ్ కమిటీ సభ్యులు వీరేష్ , తేజ, ఎస్ఎఫ్ఐ నాయకులు రవి , ఆలీ, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


ఆవిర్భావ దినోత్సవంలో ఎస్ఎఫ్ఐ నాయకులు

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

-నూతన సంవత్సరం వేడుకలకు దూరం
-ముఖ ఆధారిత హాజరు ఉపసంహరించుకోవాలి
-ఉద్యోగ జెఎసి జిల్లా చైర్మన్ వెంగల్ రెడ్డి

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్ : ఉద్యోగులు ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ జిపిఎఫ్ లోన్లు, డిఎ అరియర్స్ వెంటనే విడుదల చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ ఐకాస జెఎసి జిల్లా చైర్మన్ సిహెచ్ వెంగల్ రెడ్డి డిమాండ్ చేశారు. నూతన సంవత్సర వేడుకలకు కూడా దూరంగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని పశుసంవర్ధక శాఖ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంగల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అలసత్వ వైఖరి వహించడం తగదన్నారు. ఎన్నికల ముందు సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్, ఎపిజిఎల్ఐలో సొమ్మును తీసుకునేందుకు వీలు లేకుండా పోయిందన్నారు. ఒకవేళ బిల్లు మంజూరైన ఉద్యోగుల ఖాతాలకు నగదు జమ కాకపోయినప్పటికీ ప్రతినెల వాయిదాలను మాత్రం చెల్లించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఉద్యోగులు తమ పిల్లలకు పెళ్లిళ్లు చేయలేని పరిస్థితి ఉందన్నారు. పెళ్లిళ్లు పిల్లల చదువులకు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రోటోకాల్‌కు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు ఏడాదంతా అసంతృప్తిగా ఉన్నారని అందుకే కొత్త సంవత్సరం వేడుకలు చేసుకోవడం లేదన్నారు. కోవిడ్ వల్ల కూడా ఈ వేడుకలకు ఉద్యోగులు దూరంగా ఉంటున్నారని అన్నారు. లోకల్ ఫండ్ ఆడిట్ డైరెక్టర్ వ్యవహార శైలి పట్ల కిందిస్థాయి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ఆయనను ఆ శాఖ నుండి మార్పు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జెఎసి జిల్లా సెక్రెటరీ జనరల్ జవహర్ లాల్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మద్దిలేటి, ఎపిఎన్‌జిఒ సంఘం నగర అధ్యక్షులు కాశన్న, ఎపిఎన్‌జివిఎఫ్ జిల్లా చైర్మన్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. జిల్లా ఖజానా శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు సాంబశివరెడ్డి, విద్యాశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు బలరామిరెడ్డి, ఎపిజెఎల్ఐ నాయకులు ఆర్అండ్‌బి ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.


డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

టీచర్ల సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని ఉపాధ్యాయులు పలు సమస్యలు పరిష్కరించాలని జిల్లా డిఇఒ వి.రంగారెడ్డికి యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష్య, ప్రధానకార్యదర్శులు జె.ఎల్లప్ప, ఎస్ఎం.జయరాజు శుక్రవారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. 2018 డిఎస్‌సి ఉపాధ్యాయులకు అందరికీ కామన్‌గా జాయినింగ్ తేదీ 2020 సెప్టెంబర్ 27గా పరిగణించాలన్నారు. సెప్టెంబర్27 తేదినే ఉపాధ్యాయులు అందరూ ఆయా మండల విద్యాధికారులను కలిసి రిపోర్ట్ చేశారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారికి పంపిన జాయినింగ్ రిపోర్టులలో కూడ సెప్టెంబర్27గా పంపారన్నారు. కాని సర్వీస్ రిజిస్టర్ నమోదులో 28గా నమోదుచేయడం వల్ల బదిలీలో వారంతా నష్టపోతున్నారన్నారు. వారందరికి సెప్టెంబర్ 27జాయినింగ్ తేది నమోదు చేయాలన్నారు. 2018 డిఎస్‌సి ఉపాధ్యాయులకు రెండవ వార్షిక ఇంక్రిమెంట్ నిరాకరిస్తున్న ఆదోని ఎస్‌టిఒ, డిటిఒ ద్వారా క్లారిఫికేషన్ ఇప్పించాలన్నారు. మొదటి విడత నాడు నేడు పనుల కొరకు హాజరైన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులందరికీ 15రోజుల సెలవు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదోని, ఆలూరు,హోళగుంద, హాలహర్వి, డోన్, దేవనకోండ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పంట నమోదు తప్పనిసరి : ఎఒ

ప్రజాశక్తి- సి బెళగల్

రైతులు పంటలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎఒ మల్లేష్ కుమార్ సూచించారు. శుక్రవారం యనగండ్ల, గుండ్రేవుల గ్రామాల్లో పంటలను పరిశీలించి పంట నమోదులో అలసత్వం వీడాలని సిబ్బందితో పేర్కొన్నారు. అలాగే పంట నమోదు ప్రయోజనాలను రైతులకు తెలపాలని రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాధిక, సోమేశ్వరి, రైతులు శ్రీనివాసరెడ్డి, దస్తగిరి పాల్గొన్నారు.

ఆమోస్ కుటుంబానికి పరామర్శ

- రూ.4 లక్షల చెక్కు అందజేత - ఉద్యోగం, భూ పంపిణీకి చర్యలు
- రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి - గోనెగండ్ల


మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్

ఇటీవలే కర్నూలు నగరంలో దారుణ హత్యకు గురైన గోనెగండ్ల మండలం అల్వాల గ్రామానికి చెందిన దళిత యువకుడు ఆమోస్ కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పరామర్శించారు. శుక్రవారం బాధితుడి కుటుంబ సభ్యులకు ఎస్సీ అట్రాసిటీ కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.4,12,500 చెక్కును ఆదోని డీఎస్పీ కె.వినోద్ కుమార్, గోనెగండ్ల తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టు అయిన ముగ్గురితో పాటు ఆమోస్ భార్య అరుణకు మొదటి నుంచి అతనిపై ద్వేషాన్ని నూరి పోసి ప్రస్తుత ఘటనకు కారకులైన ఆమె తల్లిదండ్రులను కూడా నిందితులుగా చేర్చాలని పోలీసులను ఆదేశించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కుటుంబ సభ్యుల్లో ఒకరైన మృతుడి చెల్లెలు బుజ్జమ్మకు ఉద్యోగంతో పాటు ఆ కుటుంబానికి రెండున్నర ఎకరాల భూపరిహారం అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆమోస్ కుమారుడు అఖిల్‌కు చదువు చెప్పించే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. దళితులపై దాడులు జరిగితే రాజకీయాలకు అతీతంగా స్పందించి వారికి తగిన శిక్షలు పడేలా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు, కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి రాజేష్, వైస్ ఎంపిపి ఆర్.వెంకట్రామిరెడ్డి, సర్పంచి బాష, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జగన్ పోవాలి.. చంద్రన్న రావాలి : టిడిపి

ప్రజాశక్తి-కోసిగి రూరల్

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలన రావాలని, జగన్ పాలన పోవాలని కోసిగి మాజీ సర్పంచి ముత్తురెడ్డి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు రామిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు, యువ నాయకులు సి.నర్సిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని చింతకుంట, పల్లెపాడులో పల్లెపాడు సర్పంచి రాజేంద్రనాయుడు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సురేష్ నాయుడు, సతీష్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, సామాన్యులపై అధిక ధరలతో భారాలు మోపిన వైసిపి ప్రభుత్వానికి త్వరలో పోయేకాలం వస్తుందని తెలిపారు. తాయన్న, హనుమంతు, వెంకట్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, రణతిక్కన్న, సొట్టయ్య, గాలేం వీరేష్, బుజ్జి పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధికి ప్రణాళిక : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఆదోని/రూరల్


రాయనగర్‌లో సమస్యలు తెలుకుంటున్న ఎమ్మెల్యే

పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి ప్రణాళిలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 37వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. ఇటీవల రూ.95 కోట్లతో పురపాలక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించామన్నారు. వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ ఛైర్మన్ శాంత, వార్డు కౌన్సిలర్ వరలక్ష్మి ఉన్నారు. అలాగే పట్టణంలోని రాయనగర్‌లో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రతి గడపకూ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ శాంత, పట్టణ అధ్యక్షులు బి.దేవా, చంద్రకాంత్ రెడ్డి, వెన్నుపూస రవీంద్రనాథ్ రెడ్డి, మహేష్ ప్రసాద్, రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్ వరలక్ష్మి, మురళీ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, మంజుల, రేణుక, సలీం, తాయన్న, నాగరాజు, రామకృష్ణ, దేవదాసు, అహ్మద్ బాష, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, రామలింగేశ్వర, ఈరన్న, వేణు, సీన, చిట్టిబాబు, ఆంధ్ర లక్ష్మన్న, అయ్యన్న, శ్రీనివాస్ రెడ్డి, సన్నీ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాలకు విరాళాలు....

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరులోని అయ్యప్ప స్వామి, పెద్దహోతూరు ఉచ్చీరప్ప తాత గాలిగోపురం నిర్మాణానికి శుక్రవారం మంత్రి గుమ్మనూరు జయరాం, ఆయన సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామి కలిసి ఆలయ నిర్వాహకులకు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు మాట్లాడారు. పెదహోతూరులో గాలిపోపురం నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళం ఇస్తానన్న మాటప్రకారం మొదటి విడతగా రూ.2.50 లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. ఆలూరులోని అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి రూ.2 లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని, ఆయన సోదరులను శాలువా కప్పి సన్మానించారు.

సమస్యలపై పోరాటంలో...

యుటిఎఫ్‌ది ముందు వరుస

- ప్రజా వైద్యులు డాక్టర్ మాలకొండయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


ఎమ్మిగనూరులో క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న మాలకొండయ్య, నాయకులు

ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవడానికి, ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ప్రజావైద్యులు డాక్టర్ జి.మాలకొండయ్య తెలిపారు. శుక్రవారం ఎమ్మిగనూరులోని ప్రాంతీయ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని, జిఒ సంపుటాలను ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.నరసింహులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడారు. యుటిఎఫ్ ప్రచురిస్తున్న డైరీ, క్యాలెండర్, జిఒ పుస్తకాలు ఉపాధ్యాయులకే గాక ఉద్యోగులు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సాధారణ పనులకు ఆసరాగా, అధికారులకు అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి మాట్లాడారు. యుటిఎఫ్ 2023 డైరీ, క్యాలెండర్, 2022 సంవత్సరంలో వచ్చిన పిఆర్‌సి-2020, విద్యారంగానికి, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల జిఒలను ఒక పుస్తక రూపంలో తయారు చేసిన అధ్యాపకదర్శిని 30 ఏళ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు, అధికారుల ఆదరణ పొందుతుందని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప మాట్లాడుతూ... యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం విడుదల చేస్తున్న జిఒలను అధ్యయనం చేసి విద్యారంగంలో వస్తున్న మార్పుల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు దావీదు, దేవపాల్, రాష్ట్ర కౌన్సిలర్ మల్లారి నాగరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కౌలన్న, వివిధ మండలాల నాయకులు రాఘవేంద్ర, వై.రామాంజనేయులు, చిన్న ఎల్లప్ప, లక్ష్మన్న, ప్రసాద్, శివకుమార్, చంద్రపాల్, గురుస్వామి, భాగ్యరాజు, హనుమంతు, నీలి నాగరాజు, ఎం.సుధాకర్, బి.రామాంజనేయులు, మల్లికార్జున, మాదన్న, జి.నారాయణ, పెద్దారెడ్డి, శ్రీనివాసులు, హనీఫ్ పాల్గొన్నారు. **ఆస్పరి** మండల వనరుల కేంద్రంలో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎంఇఒ జి.రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీదేవి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.బాబు, గోపి, మండల సీనియర్ నాయకులు కృష్ణుడు, రాముడు, ఆదెప్ప, సుంకన్న, రాజు, పద్మావతి, సుంకన్న, విజయానంద్, శివకుమార్, అల్తాఫ్ హుస్సేన్, పరమేశ్వరప్ప, ఖలీల్, సుధాకర్, జనార్ధన్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని విద్యా వనరుల కేంద్రం వద్ద యుటిఎఫ్ నూతన క్యాలెండర్, డైరీని ఎంఇఒ వినోద్ కుమార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు ఆవిష్కరించారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామన్, చంద్రపాల్, పద్మ, కాశయ్య, శంకర్ నాయక్, రాముడు, లింగన్న, గుమ్మల బాబు, జక్రియా, రామకృష్ణ, కెసి.నాగరాజు, శేఖర్ బాబు, అమానుల్లా బేగ్, ఎ.నాగరాజు, అక్బర్, రవికుమార్ పాల్గొన్నారు.


ఆస్పరిలో నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ


గోనెగండ్లలో డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- పలువురు సర్పంచుల డిమాండ్
- మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- దేవనకొండ

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించాలని వెలమకూరు, బేతపల్లి, చెల్లెల చెలిమల సర్పంచులు భాస్కర్, మహేశ్వర్ రెడ్డి, రామప్ప, నేలతలమరి ఎంపిటిసి విజయ భాస్కర్ గౌడ్ కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెలమకూరు సర్పంచి భాస్కర్ మాట్లాడారు. గ్రామంలో జలజీవన్ పథకం కింద రూ.10 లక్షలతో ఇంటింటికి కుళాయిల నిర్మాణం చేపట్టామని, చేసిన పనులకు నిధులు విడుదల చేయకపోవడం దారుణమని తెలిపారు. సింగాపురం గ్రామంలో రూ.5 లక్షలతో చేపట్టిన జలజీవన పథకం కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా అందడం లేదని తెలిపారు. టిడిపి సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. నేలతలమర్రి ఎంపిటిసి విజయభాస్కర్ గౌడ్ మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వం రైతులకు రాయితీపై బిందు సేద్యం, తైవాన్ స్ప్రేయర్, టార్పాలిన్లు వంటి వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలని కోరారు. నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని సభ దృష్టికి తెచ్చారు. ఎఒ సురేష్ బాబు సమాధానం ఇస్తూ... ఎపిఎంఐపి కింద బిందు సేద్య పరికరాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నష్టపోయిన రైతులకు పంటల బీమాను ప్రభుత్వం ఇస్తోందన్నారు. రబీ సీజన్ కింద పంటలను సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపిపి లక్ష్మీదేవి మాట్లాడుతూ... గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు అడిగిన వాటికి సరైన సమాధానాలు ఇవ్వడం లేదని చెప్పారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని కోరారు. ఎంపిటిసి తపాలా శ్రీనివాసులు మాట్లాడుతూ... హంద్రీనీవా కింద పంటలు సాగు చేసిన రైతులకు పంటలు చేతికొచ్చే వరకు దశలవారీగా సాగునీరు సరఫరా చేయాలని హంద్రీనీవా అధికారులను కోరారు. ఉపాధి ఎపిఒ కృష్ణమూర్తి మాట్లాడుతూ... గ్రామాల్లో ఉపాధి పనులను వ్యవసాయ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పండ్ల మొక్కలను ఉపాధి హామీ చట్టం కింద రైతులకు వంద శాతం రాయితీతో అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకొని పండ్ల తోటల ద్వారా అభివృద్ధి చెందాలని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జరిగే అభివృద్ధి పనులను సభ్యులకు వివరించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎఒ సురేష్ బాబు

మార్చి వరకు సాగునీరందించాలి

- ఎంపిడిఒ కార్యాలయాన్ని ముట్టడించిన అఖిలపక్ష నాయకులు

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలో హంద్రీనీవా కాలువకు మార్చి చివరి వరకు సాగునీరందించి రైతులను ఆదుకోవాలని అఖిలపక్ష నాయకులు కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించి మూడు గంటల పాటు దిగ్బంధించారు. మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు, సభ్యులు వెళ్లకుండా బైఠాయించారు. దాదాపు మూడు గంటల పాటు సభ్యులు సమావేశానికి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఎస్ఐ భూపాలుడు పోలీసు సిబ్బందితో చేరుకుని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అవసరమైతే మీపై కేసులు పెట్టి అరెస్టు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వీర శేఖర్, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి నరసరావు, లోక్‌సత్తా ఆలూరు నియోజకవర్గ నాయకులు రాందాస్ గౌడ్, రైతు సంఘం నాయకులు శ్రీరాములు మాట్లాడారు. కేసులు పెట్టి అరెస్టు చేసుకోండని, తమకేమీ అభ్యంతరం లేదని తెలిపారు. హంద్రీనీవా అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమింపబోమని తేల్చి చెప్పారు. హంద్రీనీవా డిఇ గోపీనాథ్ మాట్లాడుతూ... జనవరి 20 వరకు ప్రధాన కాలువలకు శ్రీశైలం డ్యాం నుంచి నీటి విడుదల చేస్తున్నారని తెలిపారు. పందికోన రిజర్వాయర్ ద్వారా ఫిబ్రవరి వరకు రైతులకు సాగునీరందించేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఎంపిపి లక్ష్మీదేవి, ఎంపిడిఒ గౌరీదేవి మాట్లాడుతూ... మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉందని, అధికారుల హామీతో ఆందోళన విరమింపజేయాలని కోరారు. ఈ మేరకు అఖిలపక్ష నాయకులు ఆందోళన విరమించి హంద్రీనీవా అధికారులకు వినతిపత్రం అందించారు. జనవరి 20 తర్వాత ఆందోళనలు ప్రారంభిస్తామని తెలిపారు. వివిధ గ్రామాల సర్పంచులు భాస్కర్, రామప్ప, శేషిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు మాలిక్ బాష, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, వెంకట స్వామి గౌడ్, బజారి, గాజుల శ్రీనివాసులు, బడే సాబ్, యూసుఫ్ బాష, కెపి.రాముడు, సూరి, మహబూబ్ బాషా, నెట్టేకల్ పాల్గొన్నారు.


ఎంపిడిఒ కార్యాలయం ముందు బైఠాయించిన అఖిలపక్ష నాయకులు

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని తుంగభద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి ట్యాబ్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరయిన ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ విద్య పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అంతకుముందు పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు విద్యార్థులు పెద్ద ఎత్తున పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు.

పంట నమోదుపై అవగాహన కల్పించాలి : ఎఒ ఆనంద్

ప్రజాశక్తి - చిప్పగిరి

పంటలు వేసుకున్న ప్రతి రైతూ వివరాల నమోదు ఈ-క్రాపుపై రైతులకు అవగాహన కల్పించాలని రైతు భరోసా అసిస్టెంట్లకు ఎఒ ఆనంద్ తెలిపారు. శుక్రవారం చిప్పగిరి వ్యవసాయ కార్యాలయంలో ఆర్‌బికె అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రబీ పంటలు సాగు చేసిన ప్రతి రైతూ వివరాలు ఈ-క్రాప్ యాప్‌లో నమోదు చేయించుకునేలా వ్యవసాయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులతో సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. పిఎం కిసాన్‌లో పెండింగ్‌లో ఉన్న రైతులకు మొబైల్ ద్వారా సమాచారం ఇచ్చి నమోదు చేయించుకునేలా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించేటప్పుడు రాని రైతులు కూడా సమాచారం అందించ లేదని చెప్పకుండా చూసుకోవాలన్నారు. ఎఇఒ రమాదేవి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు రంగస్వామి, సుబ్బరాయుడు, వంశీ, ప్రతాప్, రాకేష్, మనోహర్, సునీత, జ్యోతిర్మయి, బాష పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో చిన్నతుంబలం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని చిన్నతుంబలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. శుక్రవారం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.చామంతి మాట్లాడారు. శాఫ్ ఆధ్వర్యంలో ఈనెల 29న డిఎస్ఎ అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో చిన్న తుంబలం విద్యార్థినులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఆల్ ఏజ్ కేటగిరిలో 1500 మీటర్లలో కె.లక్ష్మి రెండో స్థానం, 400 మీటర్లలో మూడో స్థానం, యాసిన్ 1500 మీటర్లలో మూడో స్థానం సాధించారని చెప్పారు. లాంగ్ జంప్‌లో మూడో స్థానం సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. మొదటి, రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు జనవరి 6న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కె.సుబ్బా రాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

బాల్ బాడ్మింటన్ పోటీల్లో జిల్లా తృతీయ స్థానం

ప్రజాశక్తి - ఆదోని

ఈ నెల 28 నుంచి 30 వరకు శ్రీశైలంలో జరిగిన ఎపిఎస్‌పిడిసిఎల్ బాల్ బాడ్మింటన్ పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచిందని ఆదోని ట్రాన్స్‌కో ఎడి పురుషోత్తం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 13 జట్లు టోర్నీలో పాల్గొన్నాయని తెలిపారు. తృతీయ స్థానానికి జరిగిన పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు, శ్రీశైలం జెన్‌కో జట్టుపై వరుస సెట్లలో విజయం సాధించిందని చెప్పారు. జిల్లా జట్టు తరపున పాల్గొన్న క్రీడాకారులందరు ఆదోని వారే కావడం గమనార్హమని కొనియాడారు. క్రీడాకారులను అభినందించారు.

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూలులో విద్యార్థినులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం ఇండియన్ మెడికల్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్, ఆదోని లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించారు. శిబిరంలో దాదాపు 200 మంది విద్యార్థినులకు దంత వైద్యులు గోవిందరాజు, సతీష్, అల్తాఫ్ హుస్సేన్, భీమరాజు, రవి కిరణ్ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ వర్క్ కమిటీ మెంబర్, లయన్స్ క్లబ్ ఛైర్మన్ డాక్టర్ గోపీనాథ్, స్టేట్ కమిటీ మెంబర్ డాక్టర్ కృష్ణ మూర్తి, అధ్యక్షులు ఉషా రావు, సెక్రటరీ కిరణ్ కుమార్, ప్రసాద్ రావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, సెక్రటరీ వెంకటేష్ బాబు, ఈసీ మెంబర్లు కెజి.మూర్తి, ఓంప్రకాష్, గోవిందరావు పాల్గొన్నారు.

సామాజిక సేవలో పాలుపంచుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆదోని

ప్రజావసరాలు తీర్చేందుకు వ్యాపార సంస్థలు అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి కోరారు. ప్రభుత్వ మాతా, శిశుఆస్పత్రిలో ఆదామా ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సౌజన్యంతో నెలకొల్పిన ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు తాగునీటి కోసం కొంత ఇబ్బంది ఉందని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ మాధవి లత, ఎస్‌బివిఆర్.ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ అగ్రి డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోకానంద రెడ్డి, ప్రతినిధులు పాపు నాయుడు, ఎల్.సతీష్ కుమార్ రెడ్డి, నరసింహా రెడ్డి, శివ ప్రకాష్, దామం పాల్గొన్నారు.


ఆర్ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


ఎమ్మిగనూరులో ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం పోరాడే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విజయ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ (బాలికల) కళాశాలలో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు రాము అధ్యక్షత వహించారు. అతిథిగా నాగమణి హాజరయి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థుల సమస్యల పట్ల ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతోందని తెలిపారు. దేశంలోనే అతి ఎక్కువ మంది విద్యార్థులను సభ్యులుగా కలిగి ఉండే సంఘం ఎస్ఎఫ్ఐ అని పేర్కొన్నారు. ప్రతి పేద విద్యార్థికీ నాణ్యమైన విద్య అందాలని, చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాడుతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఎస్ఎఫ్ఐ సిద్ధాంతాల గురించి, విధి విధానాల గురించి విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న బైజూస్ విధానాన్ని రద్దు చేసుకోవాలని, ప్రతి విద్యార్థికీ అమ్మఒడి, విద్యాదీవెన ఇవ్వాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని, కాస్మోటిక్ మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అజిత్ కుమార్, రాము, సైఫుల్లా, వెంకన్న, ప్రియాంక పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని సాయి డిగ్రీ కళాశాల, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భరత్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడారు. ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ మైనార్టీ ఐటిఐ కళాశాలని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు గణేష్, నాగరాజు, అమ్రేష్, గౌస్, రామానాయుడు, చందు, సన్నీ, వీరేంద్ర, సుభాన్, పవన్, రాజు, నాగరాజు, పాల్గొన్నారు. **హొళగుంద** మండలం మార్లమడికి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఇంగలదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, మండల కార్యదర్శి పరమేష్, మండల అధ్యక్షులు గురుప్రసాద్ మాట్లాడారు. ఉపాధ్యక్షులు వీరేష్, పాఠశాల కమిటీ సభ్యులు ఏసేపు, గణేష్, సాధిక్, శ్రీకాంత్, షబీర, లావణ్య, ఆయేషా, యశ్వంత్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు నరసింహులు, దండు ఖాజా ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రామన్, చంద్రపాల్, జిక్రియా, గుమ్మల బాబు, రామకృష్ణ, అశోక్, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు మోహన్, మంజునాథ్, చిరంజీవి, ఛత్రపతి, మునిస్వామి, రజాక్, ఉదయ్, షాహిద్, సమీర్ పాల్గొన్నారు.


గోనెగండ్లలో మాట్లాడుతున్న వీరన్న

27 నుంచి యువగళం పాదయాత్ర

- పాదయాత్రను జయప్రదం చేయండి
- టిడిపి ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

యువత సమస్యలే ఎజెండాగా జనవరి 27 నుంచి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని టిడిపి ఆదోని నియోజకవర్గ ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు కోరారు. శుక్రవారం ఆదోనిలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ యాత్ర కుప్పం నుంచి ప్రారంభమై 400 రోజులు 4 వేల కిలోమీటర్లు, వందకుపైగా నియోజకవర్గాల్లో సాగనున్నట్లు తెలిపారు. టిడిపి కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి బుద్ధారెడ్డి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్ ఉన్నారు. **ఆస్పరి**లోని గాంధీ పార్కు ఆవరణలో టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా నెల్లూరులో చంద్రబాబు నాయుడు సభలో మృతి చెందిన టిడిపి కార్యకర్తలకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. టిడిపి మండల కన్వీనర్ పరమా రెడ్డి, కార్యదర్శి శేషాద్రి నాయుడు, మండల మాజీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణ మాట్లాడారు. సొసైటీ మాజీ ఛైర్మన్ నౌనేపాటి, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ సంజన్న, ఎంపిటిసి రహీంతల్లా, నాయకులు ముత్యాల రెడ్డి, సుదర్శన్, రాజశేఖర్, మహానంది, మల్లేశప్ప, నాగన్న, సతీష్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ కన్వీనర్లు రాఘవేంద్ర, రఘు, వీరేష్, మారేష్, నరేష్, నాగేంద్ర, రాజు, రామాంజినేయులు, మహబూబ్, అక్బర్ పాల్గొన్నారు. **దేవనకొండ**లోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలూ చేపట్టకుండా సంక్షేమం పేరుతో అప్పులకుప్పగా మార్చిందన్నారు. టిడిపి నాయకులు బడి గింజల రంగన్న, మలకన్న, మల్లయ్య, డీలర్ బండ్లయ్య, ఆకుల వీరేష్, సర్పంచి భాస్కర్, రామారావు నాయుడు, పొట్లపాడు వెంకటేశ్, రాజా సాహెబ్, తెర్నేకల్ లతీఫ్, నాగేష్, తిమ్మప్ప, నాగేశ్వరరావు, కాశీం, రాఘవేంద్ర పాల్గొన్నారు. **ఆలూరు** టిడిపి కార్యాలయంలో ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చంద్రబాబు సభలో మృతి చెందిన కార్యకర్తలకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్, రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి నారాయణ, కర్నూలు పార్లమెంట్ బోయ సాధారిక కన్వీనర్ భాస్కర్, టిఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి నాగరాజు, తెలుగు యువత అధికార ప్రతినిధి సురేంద్ర, జిల్లా నాయకులు సోమశేఖర్, మండల కార్యదర్శి రాముడు, పట్టణ అధ్యక్షులు శేఖర్, తెలుగు యువత మండల అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ నాయకులు రామాంజిని, మసాలా జగన్, హత్తి బెళగల్ జగన్, కోట్ల యూత్ రాము యాదవ్, ఉరుకుంద పాల్గొన్నారు.


ఆదోనిలో వివరాలు వెల్లడిస్తున్న మీనాక్షి నాయుడు

విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనీలకంఠేశ్వర స్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వీవర్స్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమ్మఒడి, వసతి, విద్యా, వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే ప్రతి విద్యార్థికీ బైజూస్ యాప్‌తో ట్యాబ్ ద్వారా డిజిటల్ విద్య అభ్యసించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. విద్యార్థులు చదువులో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించినప్పుడే ముఖ్యమంత్రికి కానుకగా ఉంటుందని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, కమిషనర్ ఎన్.గంగిరెడ్డి, ఎంఇఒ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు, కో ఆపరేటివ్ స్టోర్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ డిస్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

వాలంటీర్లు, కన్వీనర్లు

సమన్వయంతో పనిచేయాలి

- వైసిపి నాయకులు సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం


పట్టాలు పంపిణీ చేస్తున్న సీతారామిరెడ్డి

ప్రజలకు సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు, పార్టీ కన్వీనర్లు సమన్వయంతో పని చేయాలని వైసిపి నాయకులు, ఎమ్మిగనూర్ ఆర్‌టిసి డిపో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వై.సీతారామిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక దుర్గారమణ, భూరమణ కల్యాణ మండపంలో మండలంలోని గ్రామాల వాలంటీర్లు, కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. వాలంటీర్లు, పార్టీ కన్వీనర్లు కలిసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. పింఛన్లపై విచారణ జరుగుతోందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛను అందేలా చూస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో తొలగి పోయిన పింఛన్లను గుర్తించి అర్హత ఉంటే వెంటనే వారి వివరాలను సేకరించాల్సిన బాధ్యత వాలంటీర్లు, కన్వీనర్లపై ఉంటుందన్నారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, జడ్‌పిటిసి తనయుడు రోగప్ప, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి, నాయకులు జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. **36 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ :** మండలంలోని ఖగ్గల్ గ్రామానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇళ్ల పట్టాలను దుర్గారమణ కల్యాణ మండపంలో సీతారామిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. విఆర్ఒ హెప్సీబా పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టంపై వర్క్ షాప్

బాధితులకు రూ. 7.12 కోట్లు సాయం

జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావులి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు పేర్కొన్నారు. అందుకే త్వరలో ఈ చట్టంపై వర్క్ షాప్ నిర్వహించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అడిషనల్ ఎస్‌పి ప్రసాద్, డిఆర్‌ఒ నాగేశ్వర రావు, ఆర్‌డిఒలు హరి ప్రసాద్, మోహన్ దాస్, డిఎస్‌పిలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కమిటీలోని అనధికారిక సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాజంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న అత్యాచారాలను నిరోధించడం, బాధితులకు సహాయం చేయడం ఈ కమిటీ ఉద్దేశ్యం అని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ,ఎస్టీలకు ఎక్కడైనా ఇబ్బందులు జరిగితే సభ్యులు వాస్తవాలను స్పెసిఫిక్‌గా కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ ఏడాది 241 కేసులకు సంబంధించి బాధితులకు రూ.7.12 కోట్లు ఆర్థిక సహాయం మంజూరు చేశామని, 10 మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పిటి.సాయిప్రదీప్ యు.రమేష్‌బాబు వై.రాజు, చిటికెల శామ్యూల్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.కోటేశ్వరరావు

బాధ పడొద్దు నేనున్నాను : మేయర్

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : వారంతా పారిశుద్ధ్య కార్మికులు, తమ గోడు చెప్పుకోవడానికి మున్సిపల్ కార్యాలయం వెళ్ళారు. మేయర్‌ను కలవడానికి ఆయన ఛాంబర్ బయట ఎదురు చూశారు. కాసేపటికి మేయర్ బయటకు వచ్చారు. అందులో ఒకరు నారాయణమ్మ అనే మహిళ మేయర్ బివై. రామయ్యను చూడగానే కన్నీటి పర్యంతమైంది. 'నేను రిటైర్మెంట్ అయ్యాను, భర్త చనిపోయాడు.. పిల్లలు చేతుకొచ్చినా ఉపాధి లేదంటూ' ఆమె గోడు వెలగక్కింది. స్పందించిన మేయర్ 'బాధ పడవద్దు..అండగా నేనున్నాను' అంటూ ధైర్యం చెప్పారు. నగర పాలక సంస్థలో పనిచేస్తున్న 100 మందికి పైగా సపాయి కార్మికులకు హెల్త్ అలవెన్సులు రావడం లేదని వారు నగర మేయర్ బివై.రామయ్యకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో వైఎస్ఆర్‌టిసి అధ్వర్యంలో మేయర్, కమిషనర్ ఎ.భార్గవ్ తేజలను కలిశారు. ఈ సందర్భంగా వారు మేయర్‌తో మాట్లాడుతూ కొందరి నిర్లక్ష్యం వల్ల నగర పాలక సంస్థలో 2020 మే నుంచి పని చేస్తున్న 100 మందికి పైగా కార్మికులకు హెల్త్ అలవెన్స్ రావడం లేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నగర పాలక సంస్థలో పనిచేస్తూ మృతి చెందిన , రిటైర్మెంట్ పొందిన ఐదుగురు కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మేయర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన మేయర్ తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిసి వైవి.రమణ, నాయకులు సి.రేణుక, మహేశ్వరి, వాణి, స్వాములు, భవాని, శ్రావణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.


మేయర్‌కు సమస్యలు వివరిస్తున్న పారిశుధ్య కార్మికులు

నవరత్నాలను ప్రజలకు వివరించాలి : ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి-తుగ్గలి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ సేవలు ఎనలేనివని, ప్రభుత్వ సేవలను ఇంటింటికి తిరుగుతూ అందిస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. శుక్రవారం తుగ్గలి గ్రామ సచివాలయ వాలంటీర్లతోపాటు, నూతనంగా ఎంపికైన సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతనంగా ఎంపికైన సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే శ్రీదేవి, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గడిచిన మూడున్నరేళ్లలో ప్రతి ఇంటికి అందించిన సంక్షేమ పథకాలను వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి తెలపాలన్నారు. మోసపూరిత వాగ్దానాల మాజీ సిఎం, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన ప్యాకేజీ పుత్రుడు జనసేన నేత పవన్ కళ్యాణ్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. అందువల్ల రానున్న ఎన్నికలలో మరోసారి వైఎస్. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడానికి ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్‌పర్సన్ విజయలక్ష్మి, జడ్‌పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపిపి మల్లికార్జున రెడ్డి, ఎర్ర నాగప్ప, నగేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి, మండలకో ఆప్షన్ సభ్యులు చాంద్‌బాష, నాగభూషణం రెడ్డి, హనుమంతు, ఈశ్వరరెడ్డి, మామిల్ల కుంట హనుమంత రెడ్డి, సత్యానారాయణ, గుంత రాఘవేంద్ర, ముక్కెళ్ల గిడ్డయ్య వారితో పాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

యువ గలం పాదయాత్రను విజయవంతం చేద్దాం : గౌరుచరిత

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27న నుంచి చేపట్టే యువగళం పాదయాత్ర ను విజయవంతం చేద్దామని పాణ్యం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం లోకేష్ పాదయాత్ర జయప్రదం చేయాలని పాత కల్లూరు ఇందిరమ్మ కట్ట వద్ద డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాతృ మూర్తి మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి తెలుగుదేశం పార్టీ శ్రేణులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె. పార్వతమ్మ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అకేపోగు వెంకటస్వామి, మాజీ ఎంపిపి బాల వెంకటేశ్వర రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, జిల్లా కోశాధికారి పియు మాదన్న, వార్డ్ ఇంచార్జులు శ్రీనివాసరావు, రవిప్రకాష్‌రెడ్డి, డివి చంద్ర, ట్రైలర్ మైనారిటీ విభాగం నాయకులు బషీర్, మౌలాలి, కల్లూరు మండల నాయకులు రామాంజనేయులు, ఎన్‌వి. రామకృష్ణ, పుల్లారెడ్డి, పెద్దకొట్టలరంగారెడ్డి, పోలిరెడ్డి, పవన్‌కుమార్, గోపి కృష్ణ, ఆల్లిపీరా, సతీష్, రవి, శీను, నవీన్, మైనారిటీ నాయకులు మాలిక్, మున్న, ఖాజా మియా, ఇబ్రహీం, ఉలిందకొండకరీం, సల్కాపురం దేవేందర్‌రెడ్డి, బతుకన్న, దొడ్డిపాడుబాషా, నెరవాడ జాఫర్, పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం: టిడిపి

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఒక ఇంచు అభివృద్ధి పనులను కూడా చేపట్టలేదని టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆరోపించారు. శుక్రవారం కల్లూరు అర్బన్ 32 వ వార్డు రాముల వారి గుడి దగ్గర నుండి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి ట్రైలర్ నాగరాజు, వార్డు నాయకులు బషీర్, గోల్డ్ ఇబ్రహీం, గౌరు బాషా, ఖాజాబాషా, వడ్డే శేఖర్, ఆనంద్‌రెడ్డి, నవీన్, డిష్ మధు,ఇబ్రహీం, జమీర్, వలి నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ, అర్బన్ వార్డ్ నాయకులు మహేష్ గౌడ్ పాల్గొన్నారు



డోన్ పట్టణాభివృద్ధికి మున్సిపల్ కౌన్సిల్ కృషి

ప్రజాశక్తి-డోన్ : డోన్ పట్టణాభివృద్ధికి మున్సిపల్ కౌన్సిల్ తీవ్రంగాకృషి చేస్తుందని మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు కావల్సిన నిధులు కేటాయించుటలకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందని అన్నారు. ఆమో దించిన వివరాలను ఆయన వెల్లడించారు. 2022-23 సవంత్సరానికి సంవరించిన మిగులు మొత్తం రూ.52, 50,000, 2023-24 మిగులు మొత్తం రూ.71,90,000 కు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. డోన్ పట్టణానికి తాగునీటి పంపింగ్ పైప్‌లైన రిపేరు కొసం 10,00,000 కేటాయించిందని, పాతబస్టాండు సర్వేనెంబర్ 544/2లో షాపు విస్తీర్ణము పెరుగుదలకు ఎనిమిది నుంచి 10పీట్ల నుంచి 16 అడుగులకు కౌన్సిల్ ఆమోదించింది. పాలకేంద్రాన్ని తొలగించుటకు టెండరు రూ.83,377.74 ఆమోదం తెలిపిందన్నారు. శానిటేషన్ లో ఎపి 21 వి6087 నంబరు ట్రాక్టర్ రిపేరులకు రూ.1,55,000 కేటాయించిందని తెలిపారు. దినసరి కూరగాయల మార్కెట్ , బస్టాండ్ ఫీజు, వారపు సంత, జంతు వధశాల కిస్తుల మోసుటకు పార్సెల్ కోసం రూ.13 లక్షలు, రూ.15 లక్షలు, ఆరులక్షలు, రెండు లక్షలు చెల్లించుటకు కౌన్సిల్ ఆమోదించిం దన్నారు. వెంకటేశ్వర్‌రెడ్డి కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టి రీటెండర్ పిలుచుటకొరకు కౌన్సిల్ అంగీకరించిం దన్నారు. రైల్వేస్టేషన్ రోడ్డు, సిసి రోడ్డుకు బదులు బిటి రోడ్డు వేయడానికి ఆమోదం తెలిపిందన్నారు. కొత్త మున్సిపల్ ఆఫీసు కొరకు ఫర్నీచర్ కొనుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందని వివరించారు. సమావేశంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు , తదితరులు పాల్గొన్నారు.



డోన్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ సప్తశైల రాజేష్

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి విద్యార్థులకు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ట్యాబ్ లను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ , సభ్యులు సంబందిత అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు కల్లూరు అర్బన్ 16 వార్డులకు చెందిన వాలంటీర్లు కన్వీనర్లకు ప్రత్యేక సమావేశాన్ని నగరంలోని రావూరి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాటసానిరాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బీవై.రామయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 16 వార్డుల కార్పొరేటర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, డైరెక్టర్లు, చైర్మన్లు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున కాటసాని రాంభూపాల్‌రెడ్డి

టిడిపి నుంచి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని ముక్కెళ్ళ గ్రామానికి చెందిన కొంతమంది టిడిపి కార్యకర్తలు శుక్రవారం తుగ్గలి నాయకులు గిడ్డయ్య, రంగన్న ఎర్రమునెప్ప, వెంకటేశు, రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీదేవి సమక్షంలో గ్రామానికి చెందిన కోయిలకొండ కాశీం, నడిపి లక్ష్మన్నశ్రీరాములు, ఆదోని రామాంజనేయులు, ఆంజనయ్య, ఆదోని శేఖరు, రాజశేఖర్, గిరిమూర్తి, ఆదోని రాజేష్ పాటు మరికొంతమంది పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి సమ్మక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి చేపట్టే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలామంది టిడిపిని వీడి వైసిపిలో చేరుతున్నారన్నారు. త్వరలోనే చాలా గ్రామాల్లో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు వైసీపీలోకి చేరుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కమిటీ అధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, జడ్‌పిటిసి పులికొండ నాయక్, మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్, వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు గిడ్డయ్య, రంగన్న, రాజు మునెప్ప పాల్గొన్నారు.


శ్రీదేవి సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలు


సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు: కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వైసిపి ప్రభుత్వం అందిస్తోందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 32 వ వార్డులోని 81 వ సచివాలయం ముజఫర్ నగర్‌లో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు నారాయణరెడ్డి, కల్లూరు మండల జడ్‌పిటిసి ఆల ప్రభాకర్ రెడ్డి, వైసిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సిసెల్ శివ సందేపోగు, నాయకులు వైజా బాలచంద్రారెడ్డి, పెద్ద టేకూరు హనుమంతు రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉలిందకొండ కెవి.రమణారెడ్డి, బసవరాజు, బాబన్న, గోపినాథ్, ఇస్మాయిల్, ఉస్మాన్, షెక్షావలి, రామన్న, హోటల్‌బాష, ముల్లా హుస్సేన్ సాహెబ్, అబ్దుల్లా, విద్యా కమిటీ చైర్మన్ రాజు(సిరాజ్), సుభాన్, సుందరం, వసంత్, ,సచివాలయ సిబ్బంది, సంబందిత అధికారులు పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న విజిల్న్ అధికారులు

ప్రభుత్వ పాఠశాలలో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఉమ్మడి జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక పథకాల అమలు తీరును శుక్రవారం విజిలెన్స్ అధికారులు నాలుగు బృందాలుగా తనిఖీలు నిర్వహించారని విజిలెన్స్ ఎస్‌పి కె. తిరుమలేశ్వర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించారన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల ,పత్తికొండ, వేముగోడు, రుద్రవరం , ఆళ్లగడ్డ ,రామళ్లకోట, వెల్దుర్తి, నందివర్గం, బనగానపల్లె మండలాల్లోని పలు పాఠశాలలో ఈ తనిఖీలను నిర్వహించారని తెలిపారు. ఈ తనిఖీల్లో పలు పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వంట తయారీ కోసం ఎల్‌పిజి గ్యాస్‌కు బదులుగా కట్టెల పొయ్యితో వంట చేస్తున్నారని తేలిందన్నారు. పైఅధికారులు పరిశీలనకు వెళ్లడం లేదని, నాణ్యతలేని గుడ్లను విద్యార్థులకు అందిస్తున్నారని గుర్తించారు. ఆహారం పప్పు సరిగా ఉడికించకుండా విద్యార్థులకు పెడుతున్నారని, తల్లిదండ్రుల విద్యా కమిటీని సక్రమంగా సమావేశాలు నిర్వహించడం లేదని బయటపడిందన్నారు. గుడ్లను స్వీకరించే ముందు పాఠశాల అధికారులు బరువు తూచుకోకుండానే గుడ్ల ట్రేలను పాఠశాల అధికారులు తీసుకుంటున్నారన్నారు. సూచిక రిజిస్టర్లు నిర్వహించడం లేదని ఈ తనిఖీల్లో గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐలు కేశవరెడ్డి, నాగరాజు యాదవ్, ఎఎఒ షణ్ముఖ గణేష్, ఎఫ్ఆర్‌ఒ ఖాన్ సాబ్, ఎజి. సిద్దయ్య, ఎమ్మార్వో వెంకటనారాయణ, ఎఇలు చంద్రశేఖర్, శ్రీనివాసరావు, ఎస్ఐ హనుమంతు, ఆర్ఎస్ఐ నగేష్ పాల్గొన్నారు.


సైకిల్ యాత్ర చేపట్టిన యువకుడిని అభినందిస్తున్న టిజి భరత్

ప్లాస్టిక్ రహిత భారత్ కావాలి

సైకిల్ యాత్ర చేపట్టిన యువకుడిని అభినందించిన టిజి భరత్

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

ప్లాస్టిక్ రహిత భారతదేశం కోసం సైకిల్ యాత్ర చేపట్టడం గొప్ప విషయమని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఆయన స్వగృహంలో భారతదేశ సైకిల్ యాత్ర చేపట్టిన గుట్టం చైతన్యను టిజి భరత్ అభినందించారు. నెల్లూరులో ప్రారంభమైన సైకిల్ యాత్ర కర్నూలు చేరుకున్న సందర్భంగా టిజి. భరత్ ఆయనకు అల్పాహార విందు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 625 రోజులు 50 వేల కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆవోపా సభ్యులు నాగేశ్వరరావు, యుగంధర్, శేషయ్య, నాగరాజు, సురేష్, జవహార్ బాబు, హరికిషన్, పురుషోత్తం, సుజాత, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పరేడ్‌కు సిల్వర్ జూబ్లీ విద్యార్థి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సిల్వర్ జూబ్లీ కళాశాలలో రెండవ సంవత్సరం హిస్టరి ఎకనామిక్స్ పాలిటిక్స్ గ్రూపు చదువుతున్న భావన జనవరి 26న ఢిల్లీలో జరిగే పరేడ్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రహ్మణ్య కుమార్ పేర్కొన్నారు. భావనను కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు ఎన్‌సిసి ఆఫీసర్స్ డాక్టర్ కన్నా , కె. అరుణ కుమారిలు అభినందనలు తెలిపారు.





ఎంపికయిన ఖోఖో జట్టుతో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తదితరులు

అంతర్ కళాశాలల ఖో-ఖో విజేత సిల్వర్‌జూబ్లీ జట్టు

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని అంతర్ డిగ్రీ కళాశాల ఖో-ఖో పోటీలు గురువారం నుంచి సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానం వేదికగా రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శివ కిషోర్, పోటీల నిర్వాహక కార్యదర్శి డాక్టర్ వై.కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్నా ఖో-ఖో పోటిలలో మొదటి సెమీ-ఫైనల్ ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు పై ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాల విజయం సాదించి ఫైనల్ చేరారు. అనంతరం రెండవ సెమీఫైనల్ బసిరెడ్డి డిగ్రీ కళాశాల, నందికోటూరు జట్టుపై సిల్వర్‌జూబ్లీ కళాశాల కర్నూలు జట్టు 19-3తో గెలిచి ఫైనల్ చేరుకుంది. ఫైనల్ మ్యాచ్ ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాల జట్టు పై సిల్వర్‌జూబ్లీ కళాశాల జట్టు 25-15 స్కోర్‌తో గెలిచి టైటిల్ కైవాసం చేసుకుంది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వర్మ గెలిచిన జట్లు కు బహుమతులు ప్రదానం చేసారు. ఈ పోటీలకు వివిధ డిగ్రీ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. మొదటి స్థానం సిల్వర్ జూబ్లీ జట్టు, రెండో స్థానం ఎస్ఎంఎల్ కాలేజ్ జట్టు ఏమ్మిగనూర్ , మూడో స్థానం ఆదోని ఆర్ట్స్ కాలేజ్ జట్టు కైవసం చేసుకున్నాయి.

సచివాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని పంప్‌హౌస్‌లో ఉన్న 115 , 120వ వార్డు సచివాలయాలను జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సంధ్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో ఉండి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి పొందేలా చూడాలని జిల్లా కలెక్టర్ సచివాలయ సిబ్బంది ఆదేశించారు.

10మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కెవిఆర్ మహిళా కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధర్యంలో ఈ నెల 28న జరిగిన జాబ్ మేళాలో 10మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 50 మంది విద్యార్థినులు పాల్గొనగా టాటా తనిష్క్, సస్య మోటార్స్, క్యారెట్ లేన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొని 16 మందిని ఎంపిక చేసినట్లు ఆమె వెల్లడించారు. జెకెసి సమన్వయ కర్త డాక్టర్ బి.ధనశ్రీ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ మహబూబ్‌బాష తెలిపారు. ఇందులో జెకెసి మెంటర్ కె. ఈశ్వరయ్య, బి.స్వర్ణ పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న అడిషనల్ డిఎంఇ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి

జిజిహెచ్ లోని పేషెంట్లకు మెరుగైన సేవలు అందించాలి

అడిషనల్ డిఎంఇ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆసుపత్రికి వచ్చే పేషంట్లను తరలించే విషయంలో నర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర వహించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్, డిఎంఇ డాక్టర్ జి నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆస్పత్రిలోని పలు వార్డులను తనిఖీ చేసి రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని పలు విభాగాలలో ఉండే పేషెంట్లను ఎమర్జెన్సీ వార్డ్, స్కానింగ్, ఎక్స్‌రే ఇతర విభాగాలకు షిఫ్ట్ చేసే విషయంలో ఎఫ్ఎన్ఒ, ఎంఎన్ఒల ద్వారా పేషెంట్లను దగ్గరుండి షిఫ్ట్ చేయించాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఫిమేల్ మెడికల్ వార్డులో ఉన్న నర్సింగ్ స్టాఫ్‌పై అసహనం వ్యక్తం చేశారు. పేషంట్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని , నర్సింగ్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ఉండే నర్సింగ్ సిబ్బందికి ప్రతి షిఫ్ట్ లో రౌండ్స్ నిర్వహించి అనంతరం పేషెంట్లకు దగ్గరుండి ట్రీట్మెంట్ , మెడిసిన్ అందేలా చూడాలని నర్సింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న పలు విభాగాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కిరణ్ కుమార్, పల్మనాలజీ విభాగధిపతి డాక్టర్ వెంకట్రావ్, నర్సింగ్ సూపరిండెండెంట్ ఆశాసజని, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో క్రీడాకారుల రాణింపు

ప్రజాశక్తి- కర్నూల్ స్పోర్ట్స్


క్రీడాకారులు చక్కటి క్రమంతో క్రీడలో పాల్గొనాలని జిల్లా వృత్తి విద్య అధికారి జమీర్ పాషా అభిప్రాయ పడ్డారు. స్థానిక డిఎస్ఎ స్టేడియంలో శుక్రవారం ఉదయం జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ - 19 వారి ఆధ్వర్యంలో అండర్ 19 క్రికెట్ జిల్లా స్థాయి ఎమ్మెపిక పోటీలు జరిగాయి. కార్యక్రమంలో వృత్తి వైద్యాధికారి జమీర్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడారంగలో రాణించాలని, గెలుపోటమిని సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలో వ్యాయామ అధ్యాపకులు చలపతి, రియాజ్, పట్టాభి, కిరణ్, మొదలగువారు పాల్గొన్నారని స్కూల్ గేమ్స్ సెక్రటరీ పద్మావతి తెలిపారు.

హీరాబెన్ మోడీకి నివాళులు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టర్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి హీరా బెన్ మోడీకి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం స్థానిక కెనాన్ ల్యాబ్ లో ఆమె మృతికి సంతాపం తెలిపారు. ఆమె చిత్రపటానికి చరిత్ర అధ్యాపకులు జిబి.ఇమ్మానియేల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.







మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్

భూములు లాక్కుంటే ఉద్యమం తప్పదు

- నివాసాలకు సమీపంలో ఇండస్ట్రీయల్ హబ్ తగదు
- చాబోలులో రైతుల భూములను సిపిఎం బృందం పరిశీలన

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం చాబోలు, అయ్యలూరు, పొన్నపురం తదితర గ్రామాలకు చెందిన రైతుల భూములను అర్బన్ డెవలప్మెంట్ పేరుతో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు బలవంతంగా లాక్కోవాలని చూస్తే ఉద్యమం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం నంద్యాల మండలం చాబోలు గ్రామంలోని రైతుల భూములను సిపిఎం ప్రతినిధుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ పరిసర ప్రాంతాలయిన చాబోలు, అయ్యలూరు, పొన్నాపురం, బిల్లలాపురం గ్రామాలలోని రైతుల భూములను కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) పేరుతో ఏడాదికి రెండేసి పంటలు పండే సుమారు 1500 ఎకరాలు పచ్చని పంట పొలాలను పరిశ్రమల కేంద్రంగా మార్చాలన్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు దుర్మార్గమైన ఆలోచనలు మానుకోవాలని అన్నారు. నంద్యాల పట్టణ పరిసర ప్రాంత రైతులు ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. నంద్యాల జిల్లాగా మార్పు చెందడం వలన తమ భూములకు మంచి విలువ పెరిగిందని, దాని వలన పిల్లల భవిష్యత్, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని రైతులు సంతోషించగా, అదే వారి పాలిట శాపంగా మారుతుందని రైతులు ఎన్నడూ ఊహించలేదని చెప్పారు. పరిశ్రమలు రావడం, పట్టణాలు అభివృద్ధి చెందడం మంచిదే అయినప్పటికీ ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల లాభసాటి కోసం స్వార్థపూరితమైన నిర్ణయాలు తీసుకొని పరిశ్రమలు గ్రామీణ, పట్టణ ప్రజల నివాసాలకు అతి సమీపంలో నిర్మించాలను కోవడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికే ఆటోనగర్‌లో ఉన్న లిక్కర్ ఫ్యాక్టరీ ద్వారా వెలువడే దుర్వాసనను భరించలేక ప్రజలు అటువైపు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారని చెప్పారు. కాబట్టి పట్టణాలకు సుదూర ప్రాంతాలలో పరిశ్రమలు నిర్మించుకోవాలని సూచించారు. రైతులు ఇండస్ట్రియల్‌కు భూములు ఇచ్చేది లేదని ఇప్పటికే సంబంధిత అధికారులకు అర్జీలను సైతం అందజేశారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు కుట్రపూరితమైన చర్యలను మానుకోవాలని, ప్రభుత్వం కుడా ఇచ్చిన డ్రాఫ్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు నాగరాజు, తోట ముద్దులు, పట్టణ కార్యదర్శి నరసింహ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట లింగం, శివ, లక్ష్మణ్, బాల హుసేన్, రైతులు పాల్గొన్నారు.


రైతుల భూములను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వైస్సార్ సెంటినరీ హాలులో నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గృహ నిర్మాణ శాఖ, సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, మునిసిపల్ స్థాయిలో ప్రతి శనివారం హౌసింగ్ డే లో భాగంగా కనీసం రెండు లేఔట్‌లకు వెళ్లి, పురోగతిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో మండల స్పెషల్ ఆఫీసర్, మునిసిపాలిటీ స్థాయిలో మునిసిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ లు, తహసిల్దార్ లు, హౌసింగ్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, విద్యుత్ శాఖల ఏ ఈ లు, సచివాలయ సిబ్బంది లేఔట్‌ల విజిట్‌కు వెళ్లాలని ఆదేశించారు. నంద్యాల జిల్లాకు 49,170 గృహాలు మంజూరయ్యాయని, ఇందులో ఇప్పటివరకు 46,535 రిజిస్టర్, 45,905 గ్రౌండింగ్, 23,389 బిలో బేస్మెంట్ లెవెల్, 9,322 బేస్‌మెంట్ లెవెల్, 2504 రూఫ్ లెవెల్, 2,224 రూఫ్ కాస్ట్‌లో, 8,466 గృహాలు పూర్తయ్యాయని చెప్పారు. మిగిలిన గృహాలను త్వరితగతిన నిర్మింప చేయాలని ఆదేశించారు. పిఎం గ్రామీణ్, టిడ్కో గృహాలకు సంబంధించి పెండింగ్ ఉన్నవి పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జెసి టి.నిశాంతి, హౌసింగ్ పిడి జిఎం శేషబాబు, నంద్యాల, డోన్, ఆత్మకూరు, ఆర్డీవోలు శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, ఎం.దాస్, హౌసింగ్ డిఇ, ఏఈ, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్డిఎ పిడి, మున్సిపల్ కమిషనర్లు, డిఎల్‌డివోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్, ఇళ్లలో దొంగల ముఠా అరెస్టు

- 24 కేసుల్లో 12 మంది అదుపులో.. : ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్/బనగానపల్లె

చైన్ స్నాచర్స్ ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. అరెస్టు అయిన ముద్దాయిలు ఈ ఏడాది పలుచోట్ల దొంగతనాలకు పాల్పడ్డారని, వారి వద్ద నుండి 5 లక్షల 20 వేల విలువ గల 100 గ్రాముల బంగారం, 3 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఇండ్లల్లో దొంగతనం చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసిన అవుకు బనగానపల్లి పోలీసులు వారి వద్ద నుండి మొత్తం 19 కేసులకు గాను రూ.50, 85,000విలువ గల 1 కేజీ 130 గ్రాముల బంగారం, రూ 5,75,000 నగదు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బ్యాగ్ లిఫ్టింగ్ చేయు దొంగల ముఠా నందికొట్కూర్ పోలీసులు పట్టుకొని వారి వద్ద 70 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి అభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ముద్దాయిలు గతంలో తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో ముత్తూట్ ఫైనాన్స్‌లో దోపిడీకి కూడా రెక్కీ నిర్వహించారన్నారు. సమాచారం మేరకు ఈ నెల 29న మధ్యాహ్నం నంద్యాల మండలం చాబోలు గ్రామానికి దగ్గర హైవే బ్రిడ్జ్ వద్ద ముద్దాయిలను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. కేసులను చేధించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన నంద్యాల, డోన్, ఆత్మకూరు డిఎస్‌పిలు సి.మహేశ్వర రెడ్డి, శ్రీనివాస రెడ్డి, శృతి అధ్వర్యంలో బనగానపల్లి సిఐ సుబ్బరాయుడు, నంద్యాల తాలూకా సిఐ వి.మురళిమోహన్ రావ్, నందికొట్కూర్ సిఐ ఓ.విజయ భాస్కర్, నంద్యాల సిసిఎస్ సిఐ పి.రామకృష్ణలను, వారి సిబ్బందిని అదనపు ఎస్పీ ఆర్.రమణతో కలిసి జిల్లా ఎస్‌పి అభినందించి, రివార్డ్‌లు ప్రకటించినారు.

ప్రముఖమే...

- ఈ ఏడాది జిల్లాలో ప్రముఖుల పర్యటన
- రాజకీయాల్లో నూతనోత్సాహం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

గతంలో ఎన్నడూ లేనట్లుగా ఈ ఏడాది ప్రముఖులు అధిక సంఖ్యలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించారు. రాజకీయ అధినేతల రాకతో ఆయా పార్టీల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. మరో వైపు సినీరంగ కార్యక్రమాల కోసం సినీతారలు కూడా జిల్లాలో సందడి చేశారు. 2022 ఏడాది ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలో ప్రముఖుల పర్యటన గురించి ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

శ్రీశైలానికి రాష్ట్రపతి : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 26న శ్రీశైలంలో పర్యటించారు. ప్రసాద్ స్కీం కింద రూ.43.08 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనం చేసుకున్నారు. శ్రీశైల మహా క్షేత్రంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి చెంచు మహిళలతో ముఖాముఖి నిర్వహించారు.


భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు స్వాగతం పలుకుతున్న మంత్రి (ఫైల్)

'జోడో' యాత్ర : ఎఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ కర్నూలు జిల్లాలో అక్టోబర్ 18 నుంచి 21 వరకు నాలుగు రోజుల పాటు పర్యటించారు. భారత్ జోడో యాత్రలో భాగంగా కర్ణాటక నుంచి ఆలూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన యాత్ర ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం మీదుగా తిరిగి కర్ణాటకలోకి ప్రవేశించింది. ఈ యాత్రలో దిగ్విజయ్ సింగ్, జైరాం రమేష్, కె.రాజు, జెడి శీలం వంటి ఎఐసిసి కీలక నేతలు కూడా పాల్గొన్నారు.

ఏడు సార్లు సిఎం : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఏడు సార్లుపర్యటించారు. ఏప్రెల్ 8న నంద్యాల ఎస్పీజీ మైదానంలో విద్యా దీవెనతో తన పర్యటనలను మొదలుపెట్టారు. మే 17న ఓర్వకల్లు మండలం గుమ్మటం తాండలో గ్రీనకో సంస్థ నిర్మిస్తున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనలో సిఎం పాల్గొన్నారు. జూన్ 5న ఆదోని నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో విద్యా కానుక కిట్లు పంపిణీ సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. సెప్టెంబరు 28న బనగానపల్లెలో రాంకో సిమెంట్ పరిశ్రమను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అక్టోబరు 17న ఆళ్లగడ్డలో రైతు భరోసా పిఎం కిసాన్ పథకాన్ని సిఎం ప్రారంభించారు. ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడు మతి చెందగా ఆయా కుటుంబసభ్యులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చారు.

చంద్రబాబు పర్యటనలు ఇలా : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ ఏడాది ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో రెండు పర్యాయాలు పర్యటించారు. మే 18న కడప జిల్లా పర్యటన ముగించుకొని అర్ధరాత్రి ఉమ్మడి జిల్లా పర్యటనకు చాగలమర్రిలో అడుగు పెట్టారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా కర్నూలులో ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశం, డోన్, జలదుర్గంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. నవంబరు 16, 17, 18 తేదీలలో పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాల్లో బాదుడే బాదుడు సభలు, రోడ్ షోల్లో చంద్రబాబు పాల్గొన్నారు.



పిన్నాపురం బాధిత రైతులకు చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు (ఫైల్)

ఉద్యమాల్లో 'వివిఎస్‌ఆర్' : ఉమ్మడి జిల్లాలో సాగిన ఉద్యమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. నాలుగు సార్లు జిల్లాలోని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దళితులపై వివక్ష సందర్భంగా జనవరి 3న కోడుమూరు మండలం అనుగొండ, అక్టోబర్ 17న ఆదోని మండలం సంతేకుడ్లూరులో నిర్వహించిన ప్రతిఘటన కార్యక్రమాల్లో డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శిగా పాల్గొన్నారు. పాణ్యం మండలం పిన్నాపురంలో గ్రీన్‌కో బాధిత రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని చలో పిన్నాపురం కార్యక్రమంలో పాల్గొనేందుకు జులై 27న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి హోదాలో ఆయన రాగా పాణ్యంలో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ సందర్భంగా నవంబర్ 28న కర్నూలులో చేపట్టిన భారీ ప్రదర్శన, బహిరంగ సభలో డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి హోదాలో హాజరయ్యారు.

'తారల' సందడి : ఈ ఏడాది వరుస సినీ కార్యక్రమాలతో కర్నూలు నగరంలో సినీ తారలు సందడి చేశారు. మార్చి 12న అఖండ కృతజ్ఞత సభ నిర్వహించారు. హీరో బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి పాల్గొన్నారు. మే 16న సర్కార్ వారి పాట విజయోత్సవ వేడుకలో హీరో మహేష్ బాబు సందడి చేశారు. జూన్ 5న నిర్వహించిన విరాట పర్వం ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో హీరో రాణా, హీరోయిన్ సాయిపల్లవి పాల్గొన్నారు. అక్టోబర్ 5న ఘోస్ట్ ప్రీ రిలీజ్ వేడుకలో హీరోలు అక్కినేని నాగార్జున, నాగచైతన్య, అఖిల్ పాల్గొని సందడి చేశారు. కార్తికేయ 2 విజయోత్సవ వేడుకలో హీరో నిఖిల్ పాల్గొన్నారు. మహానంది, యాగంటి, కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద బాలకృష్ణ వీర నరసింహారెడ్డి సినిమా చిత్రీకరణ చేశారు.




జగనన్న వసతి దీవెన చెక్కును అందజేస్తున్న సిఎం జగన్ (ఫైల్)


ఆర్థిక సహాయం అందజేస్తున్న మిత్ర బృందం సభ్యులు

స్నేహితుని కుటుంబానికి రూ. లక్ష ఆర్థికసాయం

ప్రజాశక్తి - రుద్రవరం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తన స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవడానికి తామున్నామని రుద్రవరంలోని కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాలలో 2006 విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల బృందం రూ. 1 లక్ష ఆర్థికసహాయాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. రుద్రవరం గ్రామానికి చెందిన బోయ హుస్సేన్ గత కొన్ని రోజుల క్రితం ఆర్.నాగులవరం-తిప్పారెడ్డిపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.. కుటుంబాన్ని పోషించే కుమారుడు చనిపోవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో పదో తరగతి మిత్ర బృందం బోయ హుస్సేని భార్యకు రూ.50 వేలు, అతని తండ్రి బోయ పుల్లయ్యకు రూ.50 వేల చొప్పున నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు శిలార్, మాబు హుస్సేన్, ఉదయ్, శివశంకర్, కొండయ్య, మాబుసా, రాము, సుబహాన్, ఉసేనయ్య తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - డోన్

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపిపి రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి, యుటిఎఫ్ డోన్ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, లక్ష్మయ్య, వెంకటేశ్వర్ గౌడ్, సుబ్బారాయుడు, భూకాంతరెడ్డి, సుబ్బరామయ్య, వెంకట రమణ, సురేష్, శ్రీనివాసులు, హమీద్, రవికుమార్ రెడ్డి, అల్లిపీర, ప్రతాప్ రెడ్డి, ముని రాజు, భాను ప్రకాష్ రెడ్డి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


యుటిఎఫ్ డైరీ,కాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : సిఐటియు

- నందికొట్కూరు, ఆత్మకూరులో కొనసాగిన రాష్ట్ర కార్మిక చైతన్య బస్సు యాత్ర

ప్రజాశక్తి - ఆత్మకూరు/నందికొట్కూరు

కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వరూప రాణి, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింహా రావు, రాష్ట్ర నాయకులు ఓబులు, రాధాకృష్ణలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జనవరి 2, 3, 4వ తేదీల్లో జరుగుతున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ హిందూపురంలో ప్రారంభమైన రాష్ట్ర కార్మిక చైతన్య బస్సు యాత్ర శుక్రవారం నందికొట్కూరు, ఆత్మకూరు పట్టణాల్లో కొనసాగింది. ఆత్మకూరులో కార్మిక చైతన్య బస్సు యాత్రను చక్రం హొటల్ దగ్గర నుంచి బైక్ ర్యాలీగా బస్టాండ్ వరకు చేరుకున్నారు. నందికొట్కూరులో జిల్లా నాయకులు గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. అలాగే ఆత్మకూరులో పట్టణ కార్యదర్శి రామ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర నేతలు మాట్లాడారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో 2వ తేదీ జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలన్నారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విద్యుత్, బ్యాంకు తదితర రంగాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. రాష్ట్రాల మధ్య మధ్య చిచ్చుపట్టే మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మికులు, ఉద్యోగులు రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, జిల్లా నాయకులు బాల వెంకట్, రణధీర్, పట్టణ అధ్యక్షులు రజాక్, మండల కార్యదర్శి భాస్కర్, నాయకులు భాస్కర్ రెడ్డి, గంధం నాగమణి, ఆర్ జయ, సి నాగన్న, ప్రజా సంఘాల నాయకులు నరసింహానాయక్, స్వాములు, సుధాకర్, మా భాష, రామదాసు, దినేష్, వీరన్న, కార్మికులు రైట్ భాష, మల్లయ్య, పుల్లయ్య, శివకుమార్, ఫకీర్ సాహెబ్, వెంకటేశ్వర్లు, బెస్తరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్‌వి.నరసింహారావు

ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలను రోడ్డున పడేశారు : టిడిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

వైసిపి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పథకాలను రద్దు చేసి ప్రజలను రోడ్డున పడేశారని టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాతబస్టాండ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీలకు 27, బిసిలకు 30, మైనార్టీలలకు 10 పథకాలను రద్దు చేశారన్నారు. 2019 మే 30న వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు, వివక్షలకు, నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. నిరుద్యోగ భృతిని జగన్ రద్దు చేశారన్నారు. ప్రభుత్వ విధానాలతో నాలుగు రోజులకు ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటున్నారని చెప్పారు. పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. మరోవైపు ఉపాధి లేక నిరాశ నిస్పృహల్లో యువత కొట్టుమిట్టాడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ మైనార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు, తెలుగు నాడు రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, పట్టణ ఉపాధ్యక్షులు ముల్లా షాబుల్, మండల ప్రధాన కార్యదర్శి ఆలంసా గారి హనీఫ్, మండల ప్రచార కార్యదర్శి ముల్లా గఫార్ భాష, పట్టణ తెలుగు యువత కార్యదర్శి కొలిమి సోను, నాయకులు మౌలాలి, ముల్లా అజీమ్, ముల్లా షాబుల్ మొహిద్దీన్, రామ సుబ్బయ్య యాదవ్, కొలిమి మాబాషా, కొలిమి సున్ని, కామిశెట్టి రమేష్, భాస్కర్ రెడ్డి, గురు శేఖర్ రెడ్డి, శంకర సుబ్బారావు, బషీర్, రాజేష్, టైలర్ ఖాదర్, ఖజా రసూల్, కాశినేని ఓబులేసు, ఆర్.మాభాషా తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కార్పెంటర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియషన్ నూతన క్యాలండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం లో ముస్లిం మైనారిటీ కుటుంబాలు ఎక్కువ శాతం కార్పెంటర్‌లుగా, గౌండా వృత్తి చేసుకొని జీవనం సాగిస్తున్నారని, అయితే కార్పెంటర్ వృత్తి చేసుకొనే వారికి సొంత స్థలం లేక అద్దె స్థలాల్లో వుండి తమ వత్తిని సాగిస్తున్నారని తెలిపారు. వారందరికీ గ్రామ పంచాయతీకి సమీపంలో జుర్రెరు వాగు వద్ద ఉచితంగా స్థలాలు కేటాయించామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చాంద్ బాషా,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్,మహబూబ్ బాషా, ఖాదర్బాషా, ఇబ్రహీం, రాం మోహన్ అచారి, గోవిందయ్య ఆచారి, అబ్దుల్ అలీం, ఖాజం హుస్సేన్, అబ్దుల్ బాసిత్, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.


కార్పెంటర్ల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



గతంకన్నా తగ్గిన కేసులు : ఎస్‌పి

నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో గతంతో పోలిస్తే ఈ ఏడాది కేసులు తగ్గుముఖం పట్టినట్లు జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో ఇంతవరకు 805521 దిశ యాప్స్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో అన్యూవల్ క్రైమ్ రివ్యూ, ప్రాపర్టీ రికవరీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఏడాదిలో జరిగిన పలు క్రైమ్ వివరాలను పత్రికలకు వివరించారు. గతంతో పోలిస్తే 2022లో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య 14 శాతం, గాయపడిన వారి సంఖ్య 5 శాతం తగ్గిందన్నారు. 2022లో దొంగలించిన సొత్తు రూ.4,11,36,250 కాగా కనిపెట్టబడిన సొత్తు రూ .2,35,16,750 మొత్తం 57 శాతంగా ఉందన్నారు. 42 సైబర్ నేరాలు నమోదు అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం నంద్యాల జిల్లాలో ఎప్పుడు లేని విదంగా 98శాతం వరకు ఐడి లిక్కర్ నిర్మూలించామన్నారు. జిల్లాలో ఫోక్సో నేరాల సంఖ్య 10 శాతం తగ్గుముఖం పట్టిందన్నారు. జిల్లాలో 43 హత్య కేసులు నమోదు కాబడ్డాయని తెలిపారు. మట్కా కేసులు 113 నమోదయినట్లు చెప్పారు. 24 మందిపై పిడి యాక్ట్ పెట్టి కడప సెంట్రల్ జైల్‌కు పంపినట్లు తెలిపారు.

బెలుం శింగవరం విద్యార్థులకు బస్సు సౌకర్యం

కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం శింగవరం విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించినందుకు సర్పంచ్ ప్రభావతమ్మ తిప్పారెడ్డి గోపాల్ రెడ్డి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ సహకారంతో వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి ఆధ్వర్యంలో బెలుం సింగవరం టు కొలిమిగుండ్లకు బస్సు వేశారన్నారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, రమణారెడ్డి, కంబయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

రబీ పంటల నమోదు తప్పనిసరి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు.

రుద్రవరం : రబీ సీజన్లో రైతులు సాగు చేసిన పంటల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని ఆలమూరు రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మండలంలో రబీలో సాగు చేసిన పంటలు మొక్కజొన్న, మినుము, జొన్న, సెనగ, వరి పంటలను రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో కలిసి పంట నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి, రుద్రవరం ఎఒ బి.జ్యోతి, చాగలమర్రి ఎఒ రంగ నేతాజీ, గ్రామ ఉద్యాన సహాయకులు ఫణి, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ విలువతోనే రిజిస్ట్రేషన్ చేయించుకోండి



మాట్లాడుతున్న సబ్ రిజిస్ట్రార్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని క్రయ, విక్రయదారులు తమ స్థలాలను, భూములను మార్కెట్ విలువతోనే రిజిస్టర్ చేయించుకోవాలని ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ సత్తార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏదైనా స్థలాన్ని, పొలాన్ని విక్రయించదలచినప్పుడు, కొనదల్చుకున్నప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే బహిరంగ మార్కెట్లో ఎక్కువగా ఉంటుందన్నారు. క్రయ, విక్రయదారులు ఆలోచించుకోవాలని బహిరంగ మార్కెట్ ధరకే రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల ప్రభుత్వం నుండి వచ్చే ప్రయోజనాలను దక్కించుకోవచ్చన్నారు. మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

శ్రీశైలంలో శిథిలాల తొలగింపు

శ్రీశైలం : శ్రీశైలం దేవస్థానం పరిధిలోని రథశాల వద్ద నుండి పోస్ట్ ఆఫీస్ వరకు, రథశాల వద్ద నుండి పాతాళగంగ మార్గంలో తొలగించబడిన దుకాణాల శిథిలాల తొలగింపు పనులను ఈవో ఎస్.లవన్న శుక్రవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శిథిలాల తొలగింపు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని, అప్పటిలోగా సిసి రోడ్డు వేయాల్సి ఉంటుందన్నారు. శిథిలాలలో తొలగిస్తున్న రాళ్లు, మట్టిని దేవస్థానానికి ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం లలితాంబికా దుకాణాల సముదాయాన్ని ఈవో పరిశీలించారు. చెంచు గిరిజనులకు కేటాయించిన దుకాణాల వారితో మాట్లాడుతూ వ్యాపారాలను సమర్థవంతంగా ప్రణాళిక బద్ధంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రామకృష్ణ, ప్రజా సంబంధాల అధికారి టి శ్రీనివాస్, రెవెన్యూ శాఖ పర్యవేక్షకులు అయ్యన్న, మల్లిక్, రాజా తదితరులు పాల్గొన్నారు.

4న పాత ఇనుము, ఫర్నిచర్ బహిరంగ వేలం

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో పనికిరాని ఇనుము, ఫర్నిచర్‌ను జనవరి 4న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఆసక్తి గలవారు రూ. 2 వేలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు. వస్తువులను దక్కించుకున్న వారు ప్రభుత్వ నిబంధనల మేరకు జిఎస్టిని అదనంగా చెల్లించాలన్నారు.

వాలంటీర్ పోస్టులు భర్తీ

బండి ఆత్మకూరు : మండలంలోని ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల పోస్టులను భర్తీ చేసినట్లు ఎంపీడీవో వాసుదేవ గుప్తా శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ బండి ఆత్మకూరుకు రేణుక ఎల్లమ్మ, సింగవరం జగదీశ్వర ఆచారి, ఈర్నపాడు మయూరి, సోమయాజుల పల్లె మల్లేశ్వరిలు ఎంపికైనట్లు చెప్పారు. ఎన్నికైన వాలంటీర్లకు రేపు ఎంపీడీవో కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఎంపికైన అభ్యర్థులందరూ ఈ శిక్షణకు హాజరు కావాలని కోరారు.

ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఎన్నిక

నందికొట్కూరు : ఎస్‌ఎఫ్‌ఐ నందికొట్కూరు మండల 2వ మహాసభలో మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహించి పరిష్కరించడంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. మండల కార్యదర్శిగా కుమార్, అధ్యక్షులుగా శివ, సహాయ కార్యదర్శులు ఇమ్రాన్ రామ్, థామస్, ఉపాధ్యక్షులు హరి వర్ధన్, శ్రీకాంత్, రవి, కమిటీ సభ్యులు రాజు కిరణ్ భాష, వసుంధర, వని, అజయ్, అఖిల్ తదితరులను ఎన్నుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జూపాడుబంగ్లా : మండలంలోని తాటిపాడు గ్రామానికి చెందిన ఈదురు భాష (54) బైక్‌పై వెళ్తుండగా టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు.. ఈదురుబాషా మినుము పంటకు రసాయన మందు పిచికారి చేయడానికి వ్యవసాయ మందులు తీసుకురావడానికి జూపాడుబంగ్లాకు బైక్‌పై వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో కర్నూలు నుంచి పిఎంపి కంపెనీకి చెందిన టిప్పర్ వెనకనుంచి ఢీకొంది. ఈదుర్ భాష బైక్ నుంచి కింద పడడంతో టిప్పర్ టైర్ ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

వరి ధాన్యం లోడ్ లారీ బోల్తా

బండి ఆత్మకూర్ : మండలంలోని సంత జుటూరు-బండి ఆత్మకూరు మధ్య వారధి వద్ద శుక్రవారం వరి ధాన్యంతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు ముందు చక్రాలు విరిగిపోవడంతో బోల్తా పడింది. నంద్యాలకి చెందిన లారీ వెలుగోడు మండలం మోత్కూరు గ్రామంలో వరి ధాన్యాన్ని లోడ్ చేసుకుని నంద్యాల వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు పాటించాలి

కొలిమిగుండ్ల : మండలంలోని వివిధ గ్రామాలలో న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించుకునే వారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై రమేష్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా యువకులు, ప్రజలు శనివారం రాత్రి నుండి ఇష్టానుసారంగా బైకులపై స్పీడుగా తిరగడం, కేకలు వేయడం, అల్లర్లకు పాల్పడడం వంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు చేపట్టి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా అబ్దుల్ రెహమాన్

ప్యాపిలి : నంద్యాలలో ఈ నెల 27, 28న జరిగిన సిఐటియు జిల్లా 2వ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులుగా అబ్దుల్ రెహమాన్ ఎన్నికయ్యారు. అబ్దుల్ రెహమాన్ ఎన్నిక పట్ల సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, విఆర్ఎ, గ్రామ పంచాయతీ, ఎలక్ట్రిషన్ యూనియన్ నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు అభినందనలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టర్లు విడుదల

బనగానపల్లె : పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో మార్చి నెలలో జరగబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థుల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రచార గోడపత్రికలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి బలపరుస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టభద్రుల వైసిపి ఎన్నికల ప్రచార కార్యదర్శులు శ్రీనివాసులు, సుధాకర్, భరత్, అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇద్దరికి గాయాలు

అవుకు : పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా సెప్టిక్ ట్యాంక్ నిర్మాణంలో ప్రమాదవశాత్తు ఇద్దరు కూలీలకు శుక్రవారం గాయాలయ్యాయి. వివరాలు.. ప్యాపిలి శ్రీనివాసులు, తెలుగు శ్రీనివాసులు సెప్టిక్ ట్యాంక్ నిర్మాణంలో భాగంగా పని చేస్తుండగా ప్రమాదవశాత్తు గాయపడ్డారు. గాయపడ్డ వారిని జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, పట్టణ ఉపసర్పంచ్ చల్ల రఘునాథరెడ్డి, పట్టణ మాజీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిలు పరామర్శించారు. జడ్పిటిసి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

కందుకూరు దుర్ఘటన బాధాకరం : టిడిపి

బండి ఆత్మకూర్ : పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో జరిగిన దుర్ఘటన బాధాకరమని టిడిపి నంద్యాల జిల్లా నాయకులు తాటికొండ బుగ్గరాముడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కందుకూరు ఘటనలో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి : టిడిపి



మాట్లాడుతున్న రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ

ప్రజాశక్తి - డోన్

జనవరి 27న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే యువగళం పాదయాత్ర కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు జనవరి 27 నుంచి పాదయాత్ర కుప్పం నుండి ప్రారంభమై 400 రోజులు 4000 కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు, రైతు కమిటీ మీడియా కోఆర్డినేటర్ గోసానిపల్లె శేఖర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు గోసానిపల్లె మల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** త్వరలో జరగనున్న లోకేష్ పాదయాత్రను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ కోఆర్డినేటర్ లింగ స్వామి గౌడ్, సీనియర్ నాయకులు చిన్న పుల్లారెడ్డిలు కోరారు. శుక్రవారం కొత్తపల్లిలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కందుకూరు ఘటనలో చనిపోయిన వారికి సంతాపం తెలిపారు. టిడిపి నాయకులు మోహన్ యాదవ్, శివ రాముడు, సుధాకర్, లింగన్న, వెంకటస్వామి, రహీంఖాన్, జిల్లా కెడిసిసి మాజీ డైరెక్టర్ పెద్ద మారెన్న, శేఖర్, జానకి రాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, గోవింద రెడ్డిలు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు ఎన్టీఆర్, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ 9686296862 నెంబర్‌కు నాయకులు, కార్యకర్తలు మిస్డ్ కాల్‌ను ఇచ్చారు. **నందికొట్కూరు :** నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి కోరారు. మండల అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, ఐటీడీపీ అధ్యక్షులు మూర్తుజావలి, లీగల్ సెల్ నాయకులు జాకీర్ హుస్సేన్ బీసీ సెల్ అధ్యక్షులు వేణుగోపాల్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలలో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచార వాల్ పోస్టర్లు విడుదల చేశారు. **మిడుతూరు :** మిడుతూరులోని టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కలాం, వినయతుల్లా, చాన్ బాషా, నాగేంద్ర, సలాం, ఆర్ పల్లి సలాం భాష తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** లోకేష్ పాదయాత్రను జయప్రదంచేయాలని టిడిపి మండల అధ్యక్షుడు రామసుబ్బయ్య కోరారు. రామచంద్రుడు, బాల రంగన్న, పుల్లారెడ్డి, శ్రీబిల్లి రాజు, ప్రకాష్, గోవిందు, వెంకట్ రాముడు పాల్గొన్నారు. **పాములపాడు :** నారా లోకేష్ చేపట్టే యువ గళాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్, గోవిందు, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** నారా లోకేష్ యువగళం పాదయాత్ర జయప్రదం చేయాలని మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి సెక్షావలి చౌదరి కోరారు. శేషారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళ్లులర్పించారు. ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్, తిరుమలేష్ చౌదరి, చంద్రశేఖర్ చౌదరి, రూబెన్, మేకల నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, మధు, అంజి, రామ్మూర్తి, రమేష్ రెడ్డి ,రామారం శివ తదితరులు పాల్గొన్నారు.





మిడుతూరులో మాట్లాడుతున్న నాయకులు







మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

వైసిపి అసమర్థ పాలనకు చరమగీతం పాడేందుకు లోకేష్ పాదయాత్ర

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ : వైసిపి అసమర్థ పాలనకు చరమగీతం పాడేందుకు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేయనున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల కోసం పాదయాత్రగా వచ్చే లోకేష్‌ను అందరూ ఆశీర్వదించాలన్నారు. నారా లోకేష్‌ను పాదయాత్రలో కలవాలంటే 9686286862 నెంబర్ను సంప్రదించాలని ఆమె యువతను కోరారు. కందుకూరు ఘటనలో 8 మంది కార్యకర్తలు చనిపోవడం బాధాకరమన్నారు. అనంతరం మండలంలోని ఓబులంపల్లి గ్రామంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, ఓబులంపల్లె నాయకులు గౌరు రామకష్ణారెడ్డి , పెండేకంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

యువదళం పాదయాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ త్వరలో చేపట్టే యువదళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, యువ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డిలు పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు యువ గళం పాదయాత్ర కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పివి కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, కాపులపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, ఉప సర్పంచ్ బురానుద్దీన్, నాయకులు గులదుర్తి హరి, రాయలసీమ సలాం, వెల్కమ్ ఫోటో స్టూడియో అల్తాఫ్, టిక్ టాక్ కలం, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.



యువ దళం పాదయాత్ర పోస్టర్లను

ఎస్‌సి సబ్ ప్లాన్‌ను కొనసాగించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఆత్మకూరు

దళితుల అభివృద్ధి కోసం పోరాడి సాధించుకున్న ఎస్సీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల రామదాసు, జిల్లా ఉపాధ్యక్షులు వి.యేసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుదర్శన వర్మ స్మారక భవనంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం సంఘం అధ్యక్షురాలు రంగమ్మ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం 2023 మార్చి నాటికి ముగుస్తుందని, ఈ చట్టం వల్ల ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో దళితులకు 15, గిరిజనులకు 8 శాతం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సి ఉందని, కానీ పాలకులకు చిత్తశుద్ధి లేని కారణంగా గడిచిన కాలమంతా నిధులు కేటాయించకపోవడం, కేటాయించిన నిధులను ఖర్చు చేయకపోవడం కారణంగా దళితుల అభివృద్ధి గొర్రెతోక బెత్తెడు సామెతలా తయారయిందన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దళిత, గిరిజనుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్నట్లయితే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా కొనసాగించి అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు నక్క సంపత్, పాతకోట భాస్కర్, గంధం హుస్సేనమ్మ, బజారు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి

ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలి

- జిల్లా మలేరియా అధికారి కామేశ్వర్ రావు

ప్రజాశక్తి - సిరివెళ్ల

ప్రతి ఒక్కరూ ఫ్రై డే డ్రై డేగా పాటించాలని జిల్లా మలేరియా అధికారి కామేశ్వర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం శిరివెళ్లలోని పీహెచ్సీలో డెంగ్యూ పాజిటివ్ కేసును ఆయన పరిశీలించారు. డెంగ్యూ కేసు చుట్టుపక్కల ఏరియాలో ఏడీస్ ఈజిప్టే లార్వాను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటి నిలువలను తొలగించాలన్నారు. నీటి నిలువలలో గుడ్లు పెట్టి దోమలుగా వృద్ధి చెందుతాయని తెలిపారు. గుడ్డు, లార్వా దశలలో నివారణ చర్యలు తీసుకుంటే దోమ పెరుగుదలను సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బందితో రక్త నమూనాలను సేకరించారు. పాజిటివ్ కేస్ చుట్టుపక్కల కంటైనర్ సర్వే చేయించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అమినాబి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. దస్తగిరి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు దస్తగిరి, ఉపాధ్యాయులు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు జరీనా బేగం యాగంటప్ప , లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** ఉత్తమ విద్యతోనే సమాజాభివృద్ధి చెందుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్లు గీత కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు విజయ్ శేఖర్ గౌడ్ అలియాస్ కొండయ్య గౌడ్ అన్నారు. మండలంలోని అబ్దుల్లాపురం జడ్పీ స్కూల్లో హెచ్‌ఎం ఆధ్వర్యంలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తోల్లమడుగు నాయకులు వెంకట కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. **అవుకు :** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ కదిరి రాగలత, హెచ్‌ఎం సుబ్రహ్మణ్యంలు ట్యాబులు శుక్రారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, రామ గోవిందయ్య, ఖాద్రి తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలకు సంపద కన్నా విద్య అందించడం గొప్పదని గ్రామ సర్పంచ్ యస్ జమీలాబి, ఎంపీటీసీ పీరుసాహెబ్ గారి ముబీనా బేగం, మాజీ మండల ఉపాధ్యక్షులు యస్ మహబూబ్ బాషా తెలిపారు. మండలంలోని ముసలమడుగు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నారాయణ ఆధ్వర్యంలో 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. విద్యా కమిటీ చైర్మన్ నూరుల్లా, సభ్యులు హాఫిజ్ లతీఫ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రుద్రవరం :** ప్రతి విద్యార్థి చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీరరాఘవరెడ్డి తెలిపారు. రుద్రవరంలోని కన్యకాపరమేశ్వరి ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 8వ తరగతి విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంపీపీ బాలస్వామి, వైసీపీ నాయకులు బైరి బ్రహ్మం, దేవగుడి జాకీర్ హుస్సేన్, పాఠశాల కమిటీ చైర్మన్ బ్రహ్మయ్య, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కొత్తపల్లి : విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేస్తున్న దృశ్యం



కొలిమిగుండ్ల : విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేస్తున్న దృశ్యం

న్యూ ఇయర్ వేడుకలకు దూరం : మాజీ ఎమ్మెల్యే



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి


బనగానపల్లె : నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ముందుగా 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలకు అందుబాటులో ఉండటం లేదని, తనను కలవడానికి ఎవరూ రావద్దని తెలిపారు.

బేస్‌బాల్ ఇండియా జట్టుకు చాగలమర్రి వాసి ఎంపిక

చాగలమర్రి : చాగలమర్రి పట్టణానికి చెందిన షాహీద్ ఇండియా బేస్ బాల్ టీంకు ఎంపికైనట్లు జిల్లా బేస్‌బాల్ కార్యదర్శి సుబ్బయ్య తెలియజేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నవంబరులో పంజాబ్ రాష్ట్రంలోని లౌలీ యూనివర్సిటీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. ప్రతిభను గుర్తించి ఇండియా జట్టులో స్థానం కల్పించారని వివరించారు. వచ్చే ఏడాది జనవరి 27 నుంచి ఫిబ్రవరి 3 వరకు పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్ నగరంలో జరిగే వెస్ట్ ఏషియా (పశ్చిమ ఆసియా) కప్‌లో ఇండియా సీనియర్ బేస్బాల్ జట్టు తరపున పాల్గొంటాడని వివరించారు. జనవరి 7 నుంచి 23 వరకు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘడ్లోని పంజాబ్ యూనివర్సిటీలో జరిగే ఇండియా బేస్బల్ జట్టు శిక్షణా శిబిరంలో క్రీడాకారుడు పాల్గొననున్నట్లు తెలిపారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభం

వెలుగోడు : వెలుగోడు లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల నమూనాలను ల్యాబ్‌లో పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే శిల్పాను పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేల్ బృందం ఘనంగా సన్మానించారు. అలాగే వెలుగోడు పట్టణంలోని సీపీ నగర్ కాలనీలో గడపగడప కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. అంతకుముందు అమీర్ అలి ఖాన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జైపాల్, కాంట్రాక్టర్ రామ్మోహన్ రెడ్డి, షంషీర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

పార్టీ పటిష్టతకు కన్వీనర్లు కృషి చేయాలి

- మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే గంగుల నాని

ప్రజాశక్తి - చాగలమర్రి

గ్రామ సచివాలయ కన్వీనర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం చాగలమర్రిలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్లో మండలస్థాయి గ్రామ సచివాలయ కన్వీనర్ల, గ్రామ వాలంటీర్ల, వైసిపి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలే వైసిపికి కొండంత బలమన్నారు. కార్యకర్తలను వైసిపి కుటుంబ సభ్యులుగా భావించి అన్ని విధాలుగా ఆదుకుంటామని, అండగా నిలుస్తామని హామీనిచ్చారు. ఇతర పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించుటకు ప్రయత్నిస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ వాలంటీర్ల పనితీరును వారు అభినందించారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారెడ్డి, మండలాధ్యక్షుడు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. అనంతరం సీనియర్ నాయకుడు గొడిగనూరు ఎంపిటిసి పత్తి నారాయణ, సర్పంచ్ సంజీవ రాయుడుల ఆధ్వర్యంలో గొడుగనూరు వాలంటీర్లు మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డిని, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, మండల కోఆప్షన్ సభ్యులు జిగ్గి గారి ఇబ్రహీం, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసులు, మార్కెట్ యా డైరెక్టర్ ముల్లా జాబీర్, ఎంపీటీసీ ఫయాజ్, లక్ష్మిరెడ్డి., నరసింహులు ,వెంకట రాముడు, సర్పంచులు బంగారు షరీఫ్, ప్రతాపరెడ్డి, ఈదుల దస్తగిరి రెడ్డి, సాగునీటి సంఘ అధ్యక్షుడు శేష రమేష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ సర్పంచ్ పుల్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పాణ్యం :** వాలంటీర్ వ్యవస్థ దేశానికే గర్వకారణంగా మారిందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. వైసిపి కార్యాలయం వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి హుస్సేన్ బీ, సర్పంచ్ పల్లవి, సూర్య నారాయణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, తమ్మారాజు పల్లె శేషు,మద్దూరు సర్పంచ్ ప్రదీప్ కుమార్ రెడ్డి,కొత్తూరు నారాయణ స్వామి శర్మ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వాలంటీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల

నేటి నుండి ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేటి నుండి ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ చైర్మన్ బి సీతారామ చంద్రుడు, ఈవో పాండురంగారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 31న ఉదయం నుండి స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు అంకురార్పణ కలశపూజ, హెూమం మంగళహారతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 6 గంటలకు హనుమద్ వాహనంపై ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి 9 గంటలకు భక్తుల కాలక్షేపం కోసం రేలారే రేలా, విజేత గోపాల్ బృందం చేత జానపద గేయాల కచేరి ఉంటుందని తెలిపారు. జనవరి 1న స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కబడ్డీ, బండలాగుడు పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం 30 మంది విద్యార్థులతో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్ హాజరై మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ 1970 డిసెంబర్ 30, 31న కేరళలోని తిరువనంతపురంలో అధ్యయనం పోరాటం నినాదంతో, స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో భగత్ సింగ్, చేగువేరా లాంటి స్వాతంత్ర సమరయోధుల ఆశయాల సాధనకు కృషి చేస్తూనే, నిరంతరం విద్యార్థుల సమస్యలపైన అలుపెరుగని పోరాటాల నిర్వహిస్తుందన్నారు. రక్తదాన కార్యక్రమాల్లో ఎస్‌ఎఫ్‌ఐ చేస్తున్న కృషి పలువురి మన్ననలు పొందిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** డోన్ పట్టణంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఎస్‌ఎఫ్‌ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జెండాను ప్రిన్సిపల్ ఆర్.రాయపురెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి తెలుగు విజయ్ కుమార్, అధ్యక్షులు అశోక్‌లు మాట్లాడారు. ఐటిఐ సిబ్బంది రాముడు, శ్రీధర్, విద్యార్థి సంఘం నాయకులు ఇర్ఫానా, మాబు, సునీల్, సురేష్, శ్రీనివాసు, మహేంద్ర పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ పద్మావతి హై స్కూల్‌లో ఎస్‌ఎఫ్‌ఐ మండలం అధ్యక్షులు ప్రేమ్ కుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కె.దినేష్ కుమార్ మాట్లాడారు. నాయకులు సాయి, దిలీప్, గంగాధర్, లింగేష్, వెంకట్ రెడ్డి, రాము, తయన్న, శివశంకర్, మున్న, మాసుంవలి, తారకేశ్వర్ రెడ్డి, ప్రతాప్, శివమణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



నంద్యాలలో జెండా ఆవిష్కరణ చేస్తున్న నాయకులు



డోన్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఆర్.రాయపురెడ్డి